





శనివారం 19, అక్టోబర్ 2024 8 పేజీలు



- సంవత్సరన్నర అయినా ముందుకు కదలని మార్కెట్ నిర్మాణం
- రూ 90 లక్షలు ఖర్చుపెట్టినా కాంట్రాక్టర్
- పైసలు విదల్చని టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు
- ఎండకు ఎండి వాన తడుస్తున్న పిల్లర్ స్టీల్ రాడ్
- రాష్ట్ర మొత్తం ఇలాగే ఉందంటున్న పబ్లిక్ హెల్త్ అధికారులు
- రహదారి ప్రక్కనే 10 ఫీట్ల లోతు త్రవ్వడంతో పొంచి ఉన్న ప్రమాదం
- చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



# జెకె ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయ్యేది ఎన్నడో!

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు జేకే కాలనీలో రెండేళ్ళ క్రితం సుమారు ఎకరంన్నర స్థలంలో నిర్మాణం మొదలుపెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి ఇక్కడ నెలకొంది. కొత్తగూడెం పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పక్కా ప్రణాళిక లేకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అధికారులకు కాంట్రాక్టర్కు ముందస్తు ఆలోచన లేకుండా సంజయ్ నగర్,బాలాజీ నగర్ కు పోయే దారిలో పొడవుతా పెద్ద గుంటను తవ్వి వదిలి పెట్టడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియకుండా ఉంది.

2లో




# పిల్లల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్వ వైభవం సాధించాలి
- విద్యతోనే సమాజంలో అసమానతలు తగ్గుతాయి
- విద్యార్థుల జీవితాలు బాగు చేయడంలోనే మన విజయం ఉంటుంది
- జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా నియమించబడిన ఉపాధ్యాయులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్

8లో

# ప్రజారక్షణలో ముందుండి మన్ననలు పొందాలి..

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజారక్షణలో ముందుండి మన్ననలు పొందాలని, పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయతను పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. శుక్రవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు, సిబ్బంది తగు చర్యలు తీసుకుంటూ పోలీస్‌శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయతను పెంచాలని తెలిపారు.

2లో



# రోగుల భాధలు ఏమాత్రం పట్టదా..?



- గాడి తప్పుతున్న ప్రభుత్వ వైద్యులు
- రోగుల బాధలు డాక్టర్లకు పట్టవా ?
- మంత్రి పొంగులేటి ఇలాఖాలో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం
- కలెక్టర్ స్పందించాలి

వివరాలు 2లో..

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ : తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ గాడి తప్పుతుంది ఎందరు వైద్యులు ఉన్నారు ఎవరు విధులు ఎప్పుడు నిర్వహిస్తున్నా వివరాలేమి రోజువారి బోర్డుపై రాయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు అంతేకాకుండా ఉదయం 10 గంటలకు వస్తారు 12 గంటలకు వెళ్లి పోతారు పాలేరు శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలా కాలనీ ఇలా ఉందంటే వేరే ప్రాంతాల్లో ఎలా ఉంటుందో మరి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు అవటంవల్లనే ఇంత దారుణంగా వ్యవస్థ ఉంది ఆస్పత్రి ఆవరణంలో సీసీ కెమెరాలు పనిచేయవు ఎందుకు పని చేయవో వారికే తెలుసు.

# జెకె ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయ్యేది ఎన్నడో!

మొదటి పేజీ తరువాయి



ఆ ప్రాంతం మొత్తాన్ని మట్టితో నింపి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కోసం పిల్లర్స్ కట్టడం వాటిని పగల గొట్టడం తొ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని కాంట్రాక్టర్ ను ప్రశ్నిస్తే ఇప్పటికే సుమారు రూ 80,90 లక్షలు ఖర్చు పెట్టాను, ఇప్పటివరకు ఒక రూపాయి కూడా తనకు రాలేదని పనులు ఎలా జరుగుతాయని అనుకుంటున్నారు మీరు అని ఆయన ప్రశ్నిస్తున్నారు. పిల్లర్స్ సగం పైన స్టీల్ రాడ్ ఎండకు ఎండి వానకు తడుస్తూ బలహీనమవుతుండడంతో కట్టబోయే స్లాబ్ ఏ విధంగా ఉంటుందో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రెండు సంవత్సరాల క్రితం 4 ఎకరాల పైబడి ఉన్న సింగరేణి జెకె కాలనీ ప్రాంతం కోటర్స్‌తో కలకల లాడుతుండగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అని డిజిటల్ లైబ్రరీ అని ఆ స్థలాన్ని కోటర్స్‌ను ఖాళీ చేపించి కోటర్సును నేలమట్టం చేశారు. డిజిటల్ లైబ్రరీ నిర్మాణం పూర్తయినప్పటికీ మంత్రి పొంగలేటి చేతుల మీదుగా ప్రారంభం కోసం ఎదురు చూస్తా ఉంది. పొంగులేటి ఇల్లందుకు వచ్చాడు పోయాడు కానీ డిజిటల్ లైబ్రరీ మాత్రం ప్రారంభం కాలేదు.... కనీసం డిజిటల్ లైబ్రరీ అయినా ప్రారంభిస్తే నిరుద్యోగులు కూర్చుని చదువుకునే అవకాశం ఉండేది. ఈ విషయంలో శాసనసభ్యులు కోరం కనకయ్య పట్టించుకోవడంలేదనే ఆరోపణలు నిరుద్యోగుల నుండి వెలువెత్తుతున్నాయి. ప్రధాన రహదారి అంతర్గత రహదారులకు అనుసంధానమై ఉండడంతో ప్రజలు బయటికి ప్రధాన రహదారి గుండా ప్రయాణించాలంటే చిమ్మ చీకటి ఆవరించి ఉండటంతో ప్రజలు బయటికి రాలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. డిజిటల్ లైబ్రరీ ప్రాంతం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు ఆ ప్రాంతం అంతా చిమ్మ చీకటి ఆవరించి ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వెలుగుతున్నాయి. సింగరేణి యాజమాన్యం కానీ మున్సిపల్ పాలకవర్గం కానీ లైట్లు పెట్టకపోవడంతో మహిళలు బయటకు పోవాలన్నా ఇంటికి రావాలన్నా దొంగల భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవలసి వస్తుందని మహిళలు పేర్కొంటున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో చైన్ స్నాచెర్లు మహిళ మెడలోని బంగారం తాడును గుంజి కింద పడేసి వెళ్లిపోయిన సంఘటన జరిగింది. కనీసం లైట్లను ఏర్పరచాలని ప్రజలు కోరుతున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయమై పబ్లిక్ హెల్త్ కొత్తగూడం ఈ ఈని వివరాలు అడగగా రాష్ట్రం మొత్తం ఇలాగే ఉంది, ఒకటి రెండు నెలలో డబ్బులు మంజూరు కానున్నాయని పనులను వేగవంతం చేస్తానని ఆయన తెలిపారు. ఇప్పటికైనా శాసనసభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, డిజిటల్ లైబ్రరీని ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజారక్షణలో ముందుండి మన్ననలు పొందాలి..





మొదటి పేజీ తరువాయి

పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కను నాటి, పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ బస్‌స్టాప్‌ను, పోలీస్ స్టేషన్లో వాహనాల కోసం ఏర్పాటు చేసిన షెడ్డును, మండల కేంద్రమైన టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు ల్లో ఏర్పాటు చేసిన నిఘానేత్రాలను ఆయన ప్రారంభించారు. పోలీస్‌స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్దిన టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ పోగుల సురేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, టేకులపల్లి, బోడు ఎస్ఐలు పోగుల సురేష్, శ్రీకాంత్‌లున్నారు.

# నవంబర్ 15, 16 తెలంగాణ కార్నివాల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణలోని పుణ్య క్షేత్రాలు – పర్యాటక కేంద్రాలు, లలిత కళలు హస్త కళలు, వంటకాలు, సమాచారం సాంప్రదాయాలు అన్ని ఒకే ప్రాంగణంలో పండుగలు కనిపించేలా తెలంగాణ కార్నివాల్ కార్యక్రమాన్ని మన కొత్తగూడెంలో నిర్వహించడం గర్వకారణమని కొత్తగూడేం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు అన్నారు. సెలబ్రిటి సొసైటీవారి ఆద్వర్యములో కొత్తగూడెంలో నిర్వహించబోయే "తెలంగాణ కార్నివాల్ కొత్తగూడెం –24" లోగోను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తెలంగాణ లౌకికవాదాన్ని ప్రస్ఫుటిస్తూ ఇక్కడి ప్రధాన మతాల వేడుకలను ఒకే ప్రాంగణంలో జరుపుకోవడం ప్రపంచంలోనే తొలిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి



సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు కన్వినర్‌గా వ్యవహరిస్తారు. అంతరించి పోయే దశలో ఉన్న తెలంగాణ హస్త కళలు, లలిత కలలు, సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుతు, తెలంగాణ సర్వస్వాన్ని ఒకే ప్రాంగణములో చూపించే ఉద్దేశముతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటి సభ్యులు తెలిపారు. కార్యనిర్వహక కమిటీ సభ్యులుగా మద్దెల శివకుమార్, అల్లి శంకర్, తాండూరు ధన్‌రాజ్, బండి శుభాకర్, ఆళ్ళ రాఘవ, గ్రంధి శశికళ, కొచ్చెర్ల కమలారాణి వ్యవహరిస్తారు.

# రోగుల భాధలు ఏమాత్రం పట్టదా?

మొదటి పేజీ తరువాయి

అలాగే రోగులకు మందులు లేవని బయట కొనుక్కోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు పేద కుటుంబాల రోగులు ఆర్థిక ఇబ్బందులు గురి అవుతున్నారు అన్ని మందులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తనిఖీల్లో చెబుతున్న వైద్యాధికారులు... రోగులు వెళితే మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నారు ప్రశ్నిస్తే ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని మాట్లాడటం విస్మయానికి గురిచేస్తుంది

### ప్రభుత్వ డాక్టర్లు.... ప్రైవేటు దందా

ప్రభుత్వ వైద్యులు 50 శాతం మంది ప్రస్తుతం ప్రైవేటు క్లినిక్ లో నడపడం లేదా ప్రైవేట్ ఆస్పత్రిలో గెస్ట్ వైద్యులుగా పని చేయడం జరుగుతుంది ఉదయం ఓపి తరువాత చాలామంది డాక్టర్లు ఆసుపత్రి నుంచి వెళ్ళిపోయి సొంత క్లినిక్ నడుపుతున్నారు సర్కార్ ఆస్పత్రిలకు వచ్చే పేద సామాన్య రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లా ఉన్నత స్థాయి డాక్టర్లు కూడా సొంత ప్రవేట్ క్లినిక్ లో ఆసుపత్రిలో ఉద్యోగులుగా ఉండటం తో సర్కారు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందటం లేదు

### అనాధికారిక డిప్యూటేషన్లే అధికం...

తిరుమలాయపాలెం లొ ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు పై వస్తున్నారు. ఎవరికి కూడా అధికారిక ఆర్డర్లు లేవు... అంతా పైరవీలతో ఇష్టమున్న చోట విధులు నిర్వహిస్తామని మౌఖీక ఆదేశాలతో విధులు నిర్వహిస్తున్నారు. కానీ డిప్యూటేషన్ల పై తిరుమలాయపాలెం పీహెచ్‌సీల్లో మరియు వైద్య విధాన పరిషత్ కి వస్తున్నారు . పీహెచ్‌సీలో పనిచేసే కొంత మంది వ్యక్తిగత అవసరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వీరి పరిస్థితి మరి దారుణంగా ఉంది ఇక్కడ కాకపోతే ఇంకోచోట చేస్తాం అని మరీ నిర్లక్ష్యంగా చెబుతారు మీరు అంతేకాకుండా ఆ పీహెచ్‌సీల్లో పనిచేసే స్టాఫ్ నర్సులు, ఆశావర్కర్లు వేధింపులకు గురిచేస్తున్నారు. కనీసం ఏఎన్ఎం లను మనుషుల్లాగా కూడా గుర్తించని పి హెచ్ సి వైద్యాధికారి ఏమైనా మాట్లాడితే వార్నింగ్ ఇవ్వటం జీతాలు రాకుండా చేస్తానని బెదిరించడం మీ దిక్కున చోట చెప్పుకోండి అనడం ... వింటుంటేనే ఇలాగా ఉందంటే భరించే వారి పరిస్థితి ఎలా ఉందో జిల్లా కలెక్టర్ పరిశీలించాలి.. మహిళా సిబ్బందనే గౌరవం లేకుండా దుర్భాషలాడుతున్నారని వారు చెప్పుకుంటున్నారు వారు మాటాలను చెప్పుకోలేక మానసికంగా లోలోపన కుంగిపోతున్నారు. అంతేకాకుండా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేదని తెలుస్తోంది. అసలు ప్రభుత్వ జీతాలతో పని చేసే వారికి ఈ డిప్యూటేషన్లేంటి రాజకీయాలతో సంబంధం ఏంటి అని మండల ప్రజలు,రోగులు మండిపడుతున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైనందుకే ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఆస్పత్రి సిబ్బంది వారు ఇష్టం వచ్చిన తీరుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ప్రత్యేక చొరవ తీసుకొని అస్తవ్యస్తంగా ఉన్న తిరుమలయపాలెం ఆసుపత్రిని సరైన మార్గంలో నడిపిస్తారని తిరుమలాయపాలెం మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు జిల్లా వైద్య ఉన్నతాధికారుల వివరణ కోరగా తిరుమలాయపాలెం హాస్పిటల్ ఇప్పుడే అభివృద్ధిలోకి వస్తుంది పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఇంకా కొంచెం సమయం పడుతుంది అని చెప్పడం జరిగింది

# విలేకరిపై హత్యాయత్నం



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** స్థానిక విలేకరి సుదర్శన్‌పై కొత్తగూడెం రోడ్డులోని జగదంబా గుంపు వద్ద గురువారం రాత్రి కొందరు వ్యక్తులు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ వెంటనే సిబ్బందితో అక్కడికి వెళ్లి గాయపడ్డ విలేకరిని ఇల్లందు ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో డాక్టర్లు ఖమ్మం తీసుకు వెళ్ళమని చెప్పగా అక్కడ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సిఐ కథారం ప్రకారం కరెంట్ ఆఫీస్ ఏ యాకు చెందిన ఉదయ్, ప్రేమ్, యాకూబ్ లకు గతంలో పాత కక్షలు ఉండేవని, అయితే గురువారం రాత్రి సుదర్శన్ తన మోటార్ సైకిల్ పై ఇల్లందుకు వస్తుండగా జగదంబగుంపు వద్ద ఆపి కొట్టారని పేర్కొన్నారు. అయితే ఈ సంఘటనలో మరో వ్యక్తి కూడా ఉన్నాడని ఆయన పేరు ఇంకా తెలియలేదని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** మండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈడూరి దేవి బాలకిరణ్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ సర్వసభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సభ్యత్వ నమోదు కన్వీనర్ గొట్టిపోల్ల దుర్గా శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్, సభ్యత్వం జిల్లా జాయింట్ కన్వీనర్ కోలిక పోగు ముసలయ్య హాజరయ్యారు. వారు గ్రామంలో ఇంటింటికి, ప్రతి షాప్ కి తిరుగుతూ బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని తెలియజేస్తూ ఆన్లైన్లో నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని అగ్రగామిగా చేస్తున్నారని, ఆయనకు మద్దతుగా ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జెట్అంగి కృష్ణ ఓబిసి మండల అధ్యక్షులు జుబ్బూరు రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు లూధిమెట్ల శ్రీకాంత్, ఓబిసి ప్రధాన కార్యదర్శి వడ్లన్నపు సాయికుమార్, బిజేవైఎం కార్యకర్తలు విజయ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్సా వెంకటేశ్వరావు ను సన్మానించిన యువజన నాయకులు





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలో జిల్లా నాయకులుగా పేరుగాంచిన పర్సా వెంకటేశ్వరావు( వెంకట్) వెంకటన్న ను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వేముల నరేష్ బాబు ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి వెంకటేశ్వరావు ను ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై దృష్టి పెడుతూ కార్యకర్తలకు నాయకులకు అన్ని వేల అందుబాటులో ఉంటూ మండల స్థాయి నుండి జిల్లా నాయకుడిగా ఎదిగి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా నియమించబడటం మండలానికి ఎంతో గర్వకారణం అని, ఆయన రాష్ట్రస్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు .అనంతరం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తన మీద చూపిస్తున్న ఆధార అభిమానానికి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్థాయి పదవి రావడంతో తన మీద మరింత బాధ్యత పెరిగిందని, ప్రతి ఒక్క కార్యకర్తకు అన్ని వేల అందుబాటులో ఉంటూ వాళ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, మైనార్టీ, యువజన, నాయకులు, పివిఆర్ యూత్, కాంగ్రెస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలబాలికలకు ట్రేడ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

### భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ వెల్లడి..

### పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన గిరిజన అభ్యర్థులు అర్హులు..

### ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోగల గిరిజన బాలబాలికలు అర్హులే...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం ఐటిడిఏ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో పదవ తరగతి పాసైన గిరిజన బాల, బాలికలకు 2024-25 విద్యా సంవత్సరానికి ఐటిఐ ముత్యాలమ్మ నగర్, మణుగూరు మండలంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) లో ప్రవేశాలు కోరుతున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల 10వ తరగతి పాసైన గిరిజన బాల, బాలికలు అడ్మిషన్ కొరకు ఈ నెల 30 వ తేదీలోగా ఆన్లైన్ చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్ తో మణుగూరు ఐటిఐ లో హాజరుకావాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 9440206990, 9989 637594 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## భద్రాద్రి రామాలయం అభివృద్ధి జరగాలి

### అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయంచేయవద్దు

### బిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్..




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి జరిగితే సంతోషమేనని బి ఆర్ఎస్ నాయకులు అకోజ్ సునీల్ కుమార్ అన్నారు.శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి ఆకాంక్షిస్తూ భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధి పై నిర్వహించిన గ్రామసభకు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, భద్రాచలం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బి,రాహుల్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కె,దామోదర్, దేవస్థానం ఈవో రమాదేవి, పంచాయతీ సెక్రటరీ, హాజరైయ్యారు.ఈ గ్రామ సభలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడారు. భద్రాచలం రామాలయం అభివృద్ధి జరిగితే బిఆర్ఎస్ పార్టీ గా మేము స్వాగతిస్తామని ఆయన అన్నారు.కానీ అభివృద్ధి పేరుతో ఎన్నో ఏళ్లుగా దేవాలయం చుట్టూ నివసిస్తూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ బొమ్మలు అమ్ముకుంటూ బొమ్మల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు, చిరు వ్యాపారులకు అన్యాయం జరగకుండా ప్రజలందరికీ న్యాయం చేయాలని ఆయన కోరారు.అభివృద్ధి వల్ల నష్టపోతున్న చిరు వ్యాపారుల లెక్కలు తీసుకొని వారికి ప్రత్యేకంగా ఒక కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోతున్నటువంటి నివాస ప్రజలకు నష్టపరిహారం పాటు వారు కోరుకున్న దగ్గర ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యలపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ కు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడతా రమేష్, గుంజా ఏడుకొండలు, బత్తుల నరసింహులు, నోముల రామిరెడ్డి. గోసుల శ్రీనివాస్, అయినాల రామకృష్ణ,యువరాజ్ బాబు, లక్ష్మణ్ రెడ్డి, బాడిస నాగరాజు తెల్లం రాణి, పూజల లక్ష్మి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు పేదల పాలిట వరం

### కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోయే ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పేదల పాలిట వరం అని తెలంగాణ ఉద్యమ నేత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేస్తూ రానున్న వారం రోజుల్లో ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభోత్సవాలు నిర్వహించబడతాయని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వ పాలకులు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజలకు మొండి చేయి చూపించారన్నారు. ఈ దిశలోనే అశ్వరావుపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి కి సహాయ సహకారాలు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యునాని వైద్య శిబిరానికి విశేష స్పందన

### వాసవి క్లబ్ ద్వారా సేవలు విస్తృతపరచాలి

### గుండాల ఎస్సై రాజమౌళి




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** వాసవి క్లబ్ ద్వారా సేవలను విశిష్టపరిచి మారుమూల ప్రాంత ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలని గుండాల ఎస్సై రాజమౌళి అన్నారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని మానాల వెంకటేశ్వర్లు నివాస ప్రాంగణంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల, ప్రెస్ క్లబ్ గుండాల, ఆర్యవైశ్య సంఘం గుండాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యునాని వైద్య శిబిరానికి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. మారుమూల ప్రాంతాల్లో వాసవి క్లబ్ సేవలు విస్తృతపరిచి ప్రజలకు అండగా నిలవాలని కోరారు. గుండాల వాసవి క్లబ్ ప్రజలకు అనేక సేవలందిస్తుందని కొనియాడారు.అనంతరం మాజీ ఎంపీపీ ముక్తి సత్యం మాట్లాడుతూ సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండటం హర్షించదగ్గ విషయమన్నారు. వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామని మారుమూల ప్రాంతంలోని ప్రజలు గత మూడు నాలుగు నెలల నుండి కాళ్ల నొప్పులు ఒంటినొప్పులతో ఇబ్బందులు పడుతున్న సంఘటన చూసి చలించి ఎనిమిది వందల మందికి యునాని మందులు అందించామన్నారు. ఇప్పటికే వాసవి క్లబ్ ద్వారా 20 కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో యునాని వైద్య శిబిరం దాతలు మానాల వెంకటేశ్వర్లు, మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, మానాల శ్రవణ్, మానాల సతీష్, మానాల ప్రణీత్ సుమారు 50 వేల విలువచేసే యునాని మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఐతా శ్రీశైలం, నాగ మల్లయ్య, పూజిత్, పాలడుగు భరత్, తవిడిశెట్టి రాంబాబు, తాటికొండ వీరన్న, మానాల ఉపేందర్, తవిడిశెట్టి నాగరాజు, తాటిపల్లి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) -** జిల్లా కార్యాలయంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారని, ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర (గాయత్రీ రవి) ఎమ్మెల్సీ- ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు( మధు), మాజీమంత్రి పువ్వాడ అజయ్కుమార్, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరావు, హరిప్రియ, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండగల రాజేందర్ హాజరవుతున్నారన్నారు. మండలంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిసిన సిడిపిఓ



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిడిపిఓ రేవతి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్యోతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అధికారి



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి హెచ్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం అసెంబ్లీ సమయానికి సందర్శించిన ఆయన అనంతరం కళాశాలలో ప్రతీ ఒక్క విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి విద్యాభివృద్ధికి అనేక సూచనలు చేశారు. విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి అధ్యాపకులు కృషిచేయాలని పేర్కొన్నారు. అదే విధంగా కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో మంచి ఫలితాలు సాధించే విధంగా సిబ్బంది కృషిచేయాలని, రాబోవు విద్యా సంవత్సరానికి ప్రవేశాలను పెంచేందుకు అధ్యాపకులు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత, ఎజిఎండి అరవింద్, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకోసం మంత్రి కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో జారె ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితి, నెలకొన్న సమస్యలను పూర్తిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వివరించి అభివృద్ధికోసం నిధులు కేటాయించవలసిందిగా వినతి పత్రంతో పాటుగా ప్రతిపాదనలు అందించారు. కాగా వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషిచేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపినట్లు జారె పేర్కొన్నారు.

## నేడు జరిగే బిఆర్ఎస్ జిల్లాస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి..

### ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్..




**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరగబోయే బిఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని మండల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన జరగబోయే ఖమ్మం ఉమ్మడి జిల్లాల మాజీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు,మాజీ మంత్రులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రమంలోనే మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## క్రీడలో మానసిక ఉల్లాసానిస్తాయి- ఐటిడిఏ పిఓ రాహుల్







**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డివిజన్ లెవెల్ బాల బాలికల ఆటలు పోటులను శుక్రవారం స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఐటిడిఎ పిఓ రాహుల్ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో ఏడు డివిజన్లోని విద్యార్థులు నవంబర్ 18, 19 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన క్రీడలకు సెలక్షన్స్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమనే ఈ క్రీడల వల్ల విద్యార్థులు పోరాటపాటిమను అలవాటు చేస్తాయని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఈ పోటీలలో క్రీడలు సెలక్షన్లు పారదర్శకంగా నిర్వహించాలని, సెలెక్ట్ అయిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఆడి జాతీయ స్థాయిలో ఆడాలన్నారు. ఆటలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని, నిత్యం వ్యానం చేయడం అవసరమని విద్యార్థులను సూచించారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూడాలని అధికారులను, వ్యాయామ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలికలకు వాలీబాల్ కోకో కబడ్డీ ఆర్చరీ అథ్లెటిక్స్ క్యారం చెస్ క్రీడలలో పోటి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం మణెమ్మ , డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, రాంబాబు, నాగేశ్వరరావు, నెహ్రూ ఏటీడీవోలు చంద్రమోహన్, జహీరుద్దీన్, అశోక్ బాబు. కిన్నెరసాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రామారావు మరియు వివిధ పాఠశాల నుంచి వచ్చిన ప్రధానోపాధ్యాయులు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు గారు, సుబ్రహ్మణ్యం, శ్రీ నగేష్, వి వెంకన్న, మోతిలాల్, ఎస్ రామారావు, ప్రత్యూష, శిరోమణి, నాగమణి, స్థానిక పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహనా





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గౌతమ్ పూర్ గ్రామపంచాయతీలో గల సింగరేణి సేవా సమితిలో ప్రగతి గ్రామ సమాఖ్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలతో డ్రగ్స్, మహిళా భద్రత, సైబర్ క్రైమ్, డయల్ 100 పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాల్గొని పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. మహిళల భద్రత తమ బాధ్యతని, మహిళలకు ఏ సమస్య వచ్చిన, ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. షీ టీమ్ పని విధానం, మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, ఆన్ లైన్ వేధింపులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, తదితర అంశాలను వివరించారు. బాలికలు, మహిళల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు. ఎక్కడైనా గంజాయి అమ్మకాలు జరిపినట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, మీ పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పిల్లలు గంజాయికి బానిస అవుతున్నారని దాన్ని నియంత్రించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని, నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ సెల్వరాజ్, బ్లూ కోర్ట్ రాజా, వెంకటేశ్వర్లు గన్మెన్ చంద్రశేఖర్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## బూర్గంపాడు పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం





**పాల్గొన్న పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్**

**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు బూర్గంపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీనగర్‌లోని ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకున్నారు. మొత్తం 210 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనా లు, 03 ఆటోలు, ఒక కారును స్వాదీనం చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న పాల్వంచ డిఎస్పి సతీష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, బూర్గంపాడు ఎస్ఐ రాజేష్, కొత్తగూడెం 1వ టౌన్ ఎస్ఐ విజయ, స్పెషల్ పార్టీ సిబ్బంది 70 మంది పాల్గొన్నారు.

## ఈ నెల 20న టియుసిఐలో ఐఎఫ్ టియు విలీన సభ

### పోస్టర్లు అంటించి, కరపత్రాలు పంచి ప్రచారం




**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 20న హైదరాబాదులో జరిగే టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శుక్రవారం టియుసిఐ కేంద్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను పాల్వంచ పట్టణంలో బస్టాండ్ సెంటర్, అంబేద్కర్‌సెంటర్, నటరాజ్‌సెంటర్, అల్లూరిసెంటర్, కేటీపీఎస్‌సెంటర్, పోస్ట్‌ఆఫీస్ సెంటర్, రాజీవ్‌గాంధీ మార్కెట్ సెంటర్, మున్సిపల్, తహసిల్దార్, విద్యుత్ కార్యాలయం సెంటర్లలో అంటించి, కరపత్రాలను పంచి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్, కార్యదర్శి నిమ్మల రాంబాబు పాల్గొన్నారు.

# సేవలో తరించిన సిద్దుగురుస్వామి..

### -అయ్యప్ప స్వాములకు ఏడేళ్లుగా బిక్షా..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
ఆయనొక సామాన్య సేవకుడు శబరిమలై అయ్యప్పను నమ్ముకొని ఏడేళ్ల క్రితం మణికంఠ స్వామి గా మాలధారణ చేసి దీక్ష కాలం ప్రారంభించిన నాటి నుండి గ్రామంలో ఎంతమంది మాలలు ధరించిన వారికి భిక్షా ను ఏర్పాటు చేసే గొప్ప మనస్సున్న వ్యక్తి ఆ అయ్యప్ప మూడ్.సిద్దు గురుని స్వామి....మండలంలోని రాజ్యతండ గ్రామానికి చెందిన మూడ్.సిద్దు అయ్యప్ప దేవునిపై నమ్మకంతో చేసే ఆయన సేవలో తరించిన పోవటంలో అతిశయోక్తి లేదు.శ్రీ ధర్మశాస్త్ర సిద్దు చారిటాబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి కొంతమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకుని అభివృద్ధి చేస్తూ అందరి ఆలోచన మేరకు సహకరిస్తూ భక్తి బావలాను పెంపొంది ంచుకుంటూ ముందుకుపోతున్నారు.ఈమేరకు శుక్రవారం అయ్యప్ప మాలలు ధరించిన 200 మంది స్వాములకు,గురుస్వాములకు 41 రోజు వరకు వున్న దీక్ష సమయంలో తను భీక్షా కార్యక్రమం ను(ఆలం హారం,భోజనం,తదితర )శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సామాజిక సేవకర్త దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాలిబ్ పాషా



హాజరై తన చేతుల మీదగా బీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా గురుస్వాములు ,అయ్యప్పలు సమక్షంలో ఆయనను శాలువాలతో సత్కరించారు.ఈ మాల దీక్షలో గురు స్వాములు గుగులోతు.కోక్యా స్వామి,భారత్ స్వామి,మూడ్.సురేష్,లాలు,పుప్పాల. నరసింహారావు ,రవి, నాగేశ్వరావు,దారాగాని.శ్రీను,రాముర్తి,సాయిబాబా,శంఖర్ ,సత్య నారాయణ గురు స్వాములతో పాటు మణికంఠ స్వాములు, కన్నె స్వాములు,కత్తి స్వాములు, గద స్వాములు పాల్గొన్నారు.

## కోడింగ్ ప్రోగ్రాంలో జాతీయ స్థాయి అవార్డు గ్రహీతకు యస్. బి. ఐ. టి చైర్మన్ అభినందనలు



**ఖమ్మం, సూర్య ప్రతినిధి**
ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ కళాశాలలో ప్లస్ వన్ విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థిని జి.షణ్ముఖప్రియ కోడింగ్ ప్రోగ్రాంలో జాతీయ స్థాయిలో అవార్డు పొందడటం పట్ల స్థానిక యస్బిఐటి కళాశాలలో యస్బిఐటి, ఆర్జెసికళాశాలల చైర్మెన్ ఆర్జేసి కృష్ణ అభినందనలు తెలిపి జ్ఞాపికను బహూకరించి శాలువాతో సత్కరించారు. ప్రముఖ న్యూమ రాలజీ, ఆస్ట్రాలజీ ఫేస్ రీడర్ డాక్టర్ గండు హరికిషోర్ తనయ జి. షణ్ముఖ ప్రియ జాతీయ స్థాయికి ఎంపికై అవార్డు పొందటం హర్షణీయమని ఆర్జేసి కృష్ణ అన్నారు. అక్టోబరు2న అరకులో వైఎస్ చిన్నారావు, హెడ్ అలియాజేమ్స్ డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటి యుయస్ఏ ఆద్వర్యంలో జరిగిన ఆన్ఐబేసిస్ ఆఫ్ కోడింగ్, వెబ్ డిజైనింగ్ ప్రోగ్రాంలో మరియు ఇండియన్ యన్జిఓ నేషనల్ కౌన్సిలింగ్ లో నేషనల్ మల్టీ టాలెంట్ విభాగంలో ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తడం సాధారణ విషయం కాదని అన్నారు. ఈమేరకు ఆర్జేసి కృష్ణ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు..

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థికసహాయం




**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆద్వర్యం లో వల్లాపురం కి చెందిన ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న మాగంటి మధుర కు కాలేజ్ ఫీజ్ నిమిత్తం 10000/- రూపాయలను డాక్టర్ కాపా మురళీకృష్ణ మన్నే కృష్ణ గార్ల ల ఆర్థికసహాయం తో అందించటం జరిగింది .ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి అనేది ఎంతో పవిత్ర మైనది అని ఆర్థికం గా వెనుక బడి వైద్య విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులను దాతలు ఆదుకోవాలి అని తెలిజేశారు ఈకార్యక్రమము లో జియస్ టి. కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు డీజేయస్ లగడపాటి ప్రభాకరరావు జడ్సి ఉంద్రు వరలక్ష్మి గంగవరపు కిషన్ సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ



**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు మనవరాలు ఎతిక్ష పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమల్లో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు అనంతరం క్లబ్ సభ్యులందరూ కలిసి వృద్ధులకు అన్నతర్పణం చేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు కట్ల సంతోష్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్ నరసింహారావు విజయకుమారి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
స్థానిక మున్సిపల్ కార్యాలయం ను సత్తుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయా నంద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలో మున్సిపల్ ఆఫీస్ లో ఉద్యోగులు పనిచేస్తున్న పనితీరును ప్రజలు వారి సమస్యపై మున్సిపల్ కార్యాలయానికి వచ్చినప్పుడు ఏ విధంగా వారిని వారి సమస్యలను పరిష్కరిస్తున్నారో మున్సిపల్ సిబ్బందిని,కమిషనర్ ను అడిగి తెలుసుకుని మున్సిపల్ సిబ్బంది యొక్క హాజరు పట్టికను చెక్ చేసుకుని విధులలో ప్రతిరోజు ఎంత మధ్య హాజరవుతున్నారు ఎంతమంది పనిచేస్తున్నారు అనే వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.. కార్యాలయం యొక్క రికార్డులను భద్రపరిచే గది అశుభ్రంగా ఉండటం గమనించి వాటిని త్వరగా సరి చేయమని కమిషనర్ తెలియజేసినారు. ప్రజలకు ప్రభుత్వానికి సంబంధించిన సొమ్మును వృధా చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దూదిపాల రాంబాబు , వార్డు కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ నూతన ఎంపీడీవోగా రమాదేవి బాధ్యతలు స్వీకరణ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ నూతన ఎంపీడీ వోగా రున్మాల్. రమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో లకావత్ రాజు పదవి విరమణ పొందడం తో కొద్దిరోజులుగా ఇంచార్జ్ ఎంపీడీవోగా కార్యాలయ సూపరిండెంట్ రవికుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజలకు ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని అన్ని వర్గాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ప్రజల సహకరించాలని ఆమె కోరారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవో ను కలిసి అభినందనలు తెలిపారు.

## గంజాయి తాగిన, అమ్మిన కఠిన చర్యలు తప్పవు

### -మధిర టౌన్ ఎస్ఐ నారబోయిన సంధ్య



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ఎవరైనా గంజాయిని తాగినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మధిర టౌన్ ఎస్ఐ నారబోయిన సంధ్య హెచ్చరించారు. ఎన్ డి పి ఎస్ కేసులో పాత నేరస్తులను శుక్రవారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఎస్సై సంధ్య మాట్లాడుతూ గంజాయిని తాగి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడితే నేరాలు చేస్తారని వాటి నియంత్రణకు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయిని అమ్మినా, తాగినా వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి ఓ వరం



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణి లక్ష్మి ఓ వరం లాంటిదని బోనకల్ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, సాధం కొండలు, గఫూర్, సీపీయం నాయకులు గుగులోతు పంతు, గర్ధావర్ లు గుగులోతు లక్ష్మణ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

– చిన్నారులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కల్లూరు సూర్య మేజర్ న్యూస్



అక్టోబర్ 18 : మండల పరిధిలోని లక్ష్మీపురం (రాళ్ల బంజర) గ్రామంలో పాత్రికేయ మిత్రుడు ఇస్లావత్ రాంప్రసాద్.అరుణ కుమారి ల చిరంజీవి చర్విక్ నాయక్ చిరంజీవి పూజాబాయి శ్రీ ల అన్నప్రసన్న ఓణీల అలంకరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారుల ఇరువురును ఆశీర్వాదించారు అనంతరం వారు వీరికి ఇచ్చిన విందును ఆరగించి వెను తిరిగారు. ఈ కార్యక్రమంలో హనుమాతండా గ్రామ మాజీ సర్పంచ్ దారావత్ మోహన్ నాయక్, మలుసూర్ తండా మాజీ వైస్ సర్పంచ్ గుగులోత్ బాల నాయక్ నోటి కృష్ణారెడ్డి మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు ప్రధాన అనుచరులు విజయరావు ప్రముఖ సీనియర్ పాత్రికేయ మిత్రులు బొల్లం రామారావు రాజ బోయిన్(శ్రీనివాసరావు రాళ్ల బంజరు లక్ష్మీపురం గ్రామ నాయకులు గుగులోతు ప్రసాద్ నాయక్, వాచ్యానాయక్ తండా గ్రామ యువ నాయకులు బాణోత్ చందు నాయక్ రవి నాయక్ వంశీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి.....

–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

–గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ డా. ఎం. మహేందర్ రెడ్డి, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, 68 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని, మిగతా కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయో లేవో పరిశీలించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. , నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 28 వేల 468 అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్షలకు హాజరవుతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ నోడల్ అధికారిగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజ్, ఖమ్మం ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కాలేజ్ ఖమ్మం ప్రిన్సిపాల్ లను రీజనల్ కోఆర్డినేటర్లు గా నియమించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో రాజేశ్వరి, ఏసీపీ రమణ మూర్తి, ఏటివో విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో సౌకర్యాల కల్పన చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి...

–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

–ల్యాండ్రీ షాపు సందర్శించి సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, బాలసదనం ముందుగా ఉన్న ల్యాండ్రీ షాపు సందర్శించి, వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ల్యాండ్రీ షాపు నిర్వహిస్తున్న ఎన్. ఉపేందర్, అతని చెల్లెలు ఆర్. సంధ్య లను ల్యాండ్రీ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. రోజువారి సరాసరి సంపాదన, పిల్లలు, కుటుంబ పోషణ, ఎక్కడ నివాసం ఉంటుంది, పిల్లల చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇల్లు కు దరఖాస్తు చేసుకున్నట్లు వారు తెలిపారు.బిసి కార్పొరేషన్ ద్వారా ఋణం పొంది, షాపు వసతులు పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి కి ఆలోచన చేయాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎవ్వరు లేరు అనే భావన వద్దు.. జిల్లా యంత్రాంగం మీ వెంట ఉంది...

–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

–బాల సదనం బి.టెక్ విద్యార్థినికి ల్యాప్ టాప్ అందించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

మనకు ఎవ్వరు లేరు, మనకు ఎవరు తోడ్పాటు ఇవ్వరు అనే భావన మనస్సు నుండి తీసివేయాలని, జిల్లా యంత్రాంగం మీ వెంట ఉందని, అన్ని విధాల తోడ్పాటు నిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక బాల సదనం సందర్శించి, సత్తుపల్లి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కె. కావ్య కు ల్యాప్ టాప్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, ఏకాగ్రతతో చదివి, లక్ష్య సాధన చేయాలని, చదువొక్కటే సమాజంలో ఉన్నత స్థానంలో నిలుపుతుందని అన్నారు. బాల సదనంలోని పిల్లలంతా గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు జిల్లా యంత్రాంగం అందజేస్తుందని తెలిపారు.బాలసదనం లో సదుపాయాలు, సమస్యల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ప్రదేశం అంతా లెవల్ చేసి, పిల్లలకు జారుడు బండ, బ్యాడ్మింటన్ కోర్ట్ ఏర్పాటు చేయాలని, మైనర్ మరమ్మతులు వెంటనే చేపట్టి, పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. చారిత్రాత్మక ప్రదేశాలు, చరిత్రకలిగిన, విజ్ఞాన, పరిశోధకమైన ప్రాంతాలు, ఆహ్లాదకరమైన విహారయాత్రలకు ప్రణాళిక చేసి, వచ్చే జనవరిలో పిల్లలను తీసుకునివెళ్లే కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది...

–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

–చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):



సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించడం, సమాజంలో మార్పు తీసుకురావటానికి విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం డిఎస్సి–2024 ద్వారా నూతనంగా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులను ఉద్దేశించి స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో ఏర్పాటుచేసిన ముఖా ముఖి కార్యక్రమం అనంతరం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.పిల్లల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంచే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ అందరు విద్యార్థులు రాసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర, జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు,మోహన్, రామారావు, శివ నారాయణ, రాఘవయ్య, ఎల్వి రెడ్డి, డాన్ బొస్కో, లింగమూర్తి, విద్యా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ మండలధ్యక్షులుగా చిలుకూరి

–సమస్యల పరిష్కారానికి కృషి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని టీ ఎస్ యూటీఎఫ్ నూతన అధ్యక్షులు చిలుకూరి.వీరాస్వామి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల పెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా చిన్నగోపతి యుపీఎస్ లో పనిచేస్తున్న చిలుకూరి. వీరాస్వామి,ప్రధానకార్యదర్శి మాదల ప్రసాద్,కోశాధికారి ఏ.నాగేశ్వరావు,ఉపాధ్యక్షులుగా రత్న సుశీలరాణి, శ్రీనివాస్ ,కార్యదర్శులు రమణ, జితేశ్,శాహిల్, నాగేశ్వరావు, కనకపల్లి,ఖాదర్,రమేష్ బాలఏసు లతో పాటు ఆడిటర్ తిరుపతయ్య ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వీరాస్వామి మాట్లాడుతూ పై విధంగా స్పందిం చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల నరసింహులు ,విజయలక్ష్మి,రాజేశ్వరి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 19 అక్టోబర్ 2024

# పిల్లల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలి...









## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో డిఎస్సి–2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి–2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కొన్ని శతాబ్దాల క్రితం విద్య కొన్ని వర్గాల వారికి మాత్రమే పరిమితంగా ఉండేదని, తరువాత బ్రిటిష్ కాలంలో వారికి అవసరమైన రకంగా మన విద్యా వ్యవస్థను మార్చడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర్యం తరువాత ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ఆ కాలంలో ప్రైవేటు విద్యకు ఆస్కారం లేదని, గ్రామాలలో ఉపాధ్యాయుడు అంటే దేవుడితో సమానంగా చూశారని, ఏ సమస్య ఉన్నా ఉపాధ్యాయులు పరిష్కరించేందుకు ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. విద్యలో ప్రైవేటీకరణ రావడంతో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత తగ్గుతూ వస్తుందని, దీనికి ముఖ్య కారణం మనం సాధించిన ఫలితాలను ప్రచారం చేసుకోకపోవడం, ప్రభుత్వ పాఠశాలలపై జరిగిన తప్పుడు ప్రచారాలు మాత్రమేనని అన్నారు. మన దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి దీపం లాంటివారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. డీఎస్సీ పరీక్షలలో విజయం సాధించి మంచి నాణ్యత కలిగిన ఉపాధ్యాయులు నేడు ఎంపిక కావడం జరిగిందని, ఇది ఉపాధ్యాయులకు మొదటి అడుగు మాత్రమేనని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత, వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయ ులకు మరింత బాధ్యత ఉంటుందని, బడు గు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశా లలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితం లో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహి స్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసత ులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయ ాలని అన్నారు. రానున్న 30 సంవత్సరాల జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుం బాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపార ు. అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉపాధ్యాయులు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చేయాలని, అర్హత ఉన్న సెలవులను పూర్తిగా వినియోగించుకోవచ్చని, అంతకు మించి సెలవులు పెట్టవద్దని అన్నారు. ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని అన్నారు. విధుల నిర్వహణలో ఉపాధ్యాయులకు అనేక రకాల ఒత్తిడులు రావచ్చని, పిల్లల కోసం మనం ఉద్యోగం చేస్తున్నామని అంశాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని అన్నారు. తన చిన్నతనంలో 7వ తరగతి వరకు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ గా ఉన్నానని, అప్పుడు విజయలక్ష్మి టీచర్ పెట్టిన శ్రద్ద కారణంగా తాను నేడు కలెక్టర్ గా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ పై శ్రద్ద పెట్టాలని కలెక్టర్ కోరారు. పేరెంట్స్ తో జవాబుదారీతనంగా పని చేయాలని అన్నారు. జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా రాసి ఉపాధ్యా యులుగా ఎంపికైన వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజంలో టీచర్ చాలా ఉన్నతమైన వృత్తి, టీచర్ల కారణంగానే మనమంతా నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడం కోసం ఉపాధ్యాయులు చేసే పనులు గొప్ప ఫలితాలు సాధిస్తాయని, మన దగ్గర చదివే పిల్లలను సొంత పిల్లలుగా భావించాలని అన్నారు. మంచి మానవులుగా, భారత దేశ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రభుత్వం 516 మందిని డిఎస్సి–2024 ద్వారా ఎంపిక చేసి, ఉత్తర్వులు జారీచేసిందని, ఇందులో 481 మంది నూతనంగా ఉపాధ్యాయులుగా చేరడం జరిగిందని అన్నారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని విద్యార్థులకు మెరుగైన జీవితం అందించడంలో ఈ ఉపాధ్యాయులు ఎంతో తోడ్పాటు అందించాలని కోరారు. సోమవరం గ్రామానికి చెందిన ఇందిర అనే ఉపాద్యాయురాలు మాట్లాడుతూ, తాను చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, సమాజంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ నేడు ఉపాధ్యాయురాలి గా ఎంపిక కావడం సంతోషంగా ఉందని, గోపాలపురంలో పోస్టింగ్ వచ్చిందని, ఇక నుంచి గోపాలపురం పాఠశాలలో టీచర్ గా పేరు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా విధులలో చేరిన ఉపాద్యాయులు ఈ సం దర్భంగా తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రధానో పాధ్యాయులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

# మునగ సాగుతో ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం

## – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –**

ఎండాకాలంలో రైతులు పొలంలో ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని, దాని ద్వారా అధిక ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్, చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం గురించి ఆయన అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపిఎంలు, ఈసీఎస్ లతో ఐడిఓసి కార్యాలయం నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలోని రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలు పండించడానికి ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే ఎకరానికి రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు రాబడి వస్తుందన్నారు. మునగ సాగు ఎందుకు చేయాలో రైతులకు అవగాహన కల్పించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ మునగసాగులో మునగ ఆకు పొడికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ప్రస్తుతం మార్కెట్లో మునగాకు పొడి ధర కేజీ వెయ్యి రూపాయలుగా ఉందన్నారు. అదేవిధంగా ఒకవేళ కాయలు పెద్దవిగా అయ్యి ఎండిపోయినప్పటికీ, ఆ గింజ ద్వారా వచ్చే నూనెకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని, ప్రస్తుతం మార్కెట్లో లీటర్ మునగ నూనె ధర రూ 3000 లుగా ఉందని, ఏ విధంగా చూసినప్పటికీ మునగ సాగు లాభదాయకమని అన్నారు. కేవలం రూ 10000 ల పెట్టుబడితో రూ 90 వేల నికర ఆదాయం, మళ్లీపెట్టుబడి రూ.10000 ఉపాధి హామీ పథకం కిందతిరిగి వస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటి విడతలో జిల్లాలో పదివేల ఎకరాలు మునగ సాగు జనవరిలో చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరు కల్లా మొదటి విడత సాగులో రైతులకు సంబంధించిన వివరాలు, రైతు పేరు, చిరునామా, రైతుకు ఎన్ని ఎకరాలు ఉంది, మునగ సాగుకు అంగీకరించారు, నీటి లభ్యత, బోరు ఉందా లేదా తదితర వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తదుపరి రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు వివరాలు ఒకవేళ రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు లేనట్లయితే కార్డ్ ఇప్పించాలి తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న, పత్తి, వరి, ఆయిల్‌ఫామ్ సాగులో కేవలం మూడు శాతం మునగ సాగు చేసేలా చర్యలు చేపట్టాలని అదికాలను ఆదేశించారు. గుండాల, ఇల్లందులో మొక్కజొన్న, పత్తి మొత్తం 32 వేల ఎకరాల్లో సాగు జరుగుతుందని, దీనిలో 1400 ఎకరాల్లో మునగ సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులు మునగ సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. మునగ సాగు ఎలా చేయాలి...? ఏం ఎరువులు వాడాలి...? దానిలో వచ్చే లాభాలు గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు అందజేస్తామని తెలిపారు. మునగ సాగు చేసే ప్రతి రైతు గట్టు పైన వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలన్నారు. మూడు సంవత్సరాల కంటే తక్కువ ఉన్న ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటగా మునగ సాగు తప్పనిసరని అన్నారు. జిల్లాలో ఇరిగేషన్ శాఖ పరిధిలో చాలా ఎకరాల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, ఆ ప్రదేశాలను వెదురు మొక్కలతో నింపాలని ఆదేశించారు. జిల్లాలోని కాలువలకు ఇరువైపులా జామాయిల్, వెదురు, సుబాబులు మొక్కలు నాటాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం అధిక సంఖ్యలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజోల్ల సాగు నీటి లభ్యతపై ఆధారపడి ఉంటుందని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచు కొని, నీటి లభ్యత ఉంటే అజోల్ల సాగు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డిఆర్డిఓ ఎన్.రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీస్ మేనేజర్ పృథ్వి, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# టియుసిఐలో ఐఎఫ్టియు వీలైన సభను జయప్రదం చేయండి

– న్యూ డెమోక్రసీ ప్రజాపందా మాస్‌లైన్ ఆధ్వర్యంలో భారి ప్రదర్శన

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాలని, వేతన జీవోలను మోడీ ప్రభుత్వం సవరణ చేయాలని, టియుసిఐలో ఐఎఫ్టియు విలిన సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లందు పట్టణంలో న్యూ డెమోక్రసీ ప్రజా పందా మాస్ లైన్ ఆధ్వర్యంలో భారి ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఎల్లన భవనం నుండి, భగత్ సింగ్ సెంటర్ నుంచి, పాత బస్టాండ్ మీదుగా జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం 2017 నుండి వేతన జీవోలను సవరణ చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఐఎఫ్టియు గత 40 యేళ్ళుగా, సింగరేణి, హమాలి, మోటర్, మున్సిపల్, తదితర రంగాలలో, వారి వేతన ఒప్పందం కొంకు, అనేక సమ్మె పోరాటాలు నిర్వహించిందన్నారు. 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా పోరాడి 8 గంటల పని సాధించి పెట్టామన్నారు. ఈ తరుణంలో విధానపరమైన నిర్ణయంతో రెండు సంవత్సరాల కాలంగా విడివడి ఐఎఫ్టియుగా అనేక కార్యక్రమాలు ఆందోళన నిర్వహించి కార్మికులను సంఘటితం పరిచిందని తెలిపారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో సంఘటిత, సంఘటిత రంగాల్లో పనిచేస్తున్న బలమైన టియుసిఐలో ఐఎఫ్టియు విలీనానికి శ్రీకారం చుట్టమని తెలిపారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక




విధానాలను ప్రతిఘటించాలంటే దేశంలో బలమైన విప్లవ కార్మిక సంఘం అవసరమని భావించి ఈ నెల 20 నుండి టియుసిఐగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడుతుందన్నారు. బలమైన కార్మిక సంఘం టియుసిఐకి ఎప్పటి లాగే తమ మద్దతును కార్మికులు కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను ఆసరా పెన్షన్లను అర్హులైన కార్మికులందరికీ ఇచ్చే విధంగా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో అర్హులైన కార్మికులకు ఇల్లు మంజూరు కాకుండా చేస్తే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత టీఆర్ఎస్ ప్రభుత్వం మూటకట్టు కున్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ నెల 20 న, హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టియుసిఐలో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోస్, వీరన్న, శేషయ్య, గురునాథం ,రఘు, సీతారాములు, బొల్లి రవి, నరేష్ వెంకన్న, మహేష్ సదా, మోటం సంపత్, పుష్ప, సత్యనారాయణ, రమా బందారు లక్ష్మి సుమిత్ర పాల్గొన్నారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – చర్ల మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులందరి సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పోలిన రామచంద్ర రావు, చెన్న సురేష్ లను, కోశాధికారిగా గుంటుపల్లి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ లారీ ఓనర్స్ కు సంబంధించిన సాధకబాధకాలన్నీ తనకు తెలుసునని ఏదైనా సమస్యలు వస్తే సభ్యులందరితో చర్చించి మంచి నిర్ణయం తీసుకుని సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జాడి బాబురావు, ములగాడ కిషోర్, అక్కిన రామకృష్ణ, నల్లూరి చందు, పుప్పాల మధు, భాస్కర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

## –మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం పక్కదోవ పట్టించిందని ఆరోపించారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 30 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా రైతులకు రుణమాఫీ కాక ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి తలో మాట చెబుతూ రైతుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొనేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతులకు పంట పెట్టుబడులకు రైతు భరోసా రూ. 15,000 లు కల్పిస్తామని హామీని మరిచారని పేర్కొన్నారు. ఇటీవల తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలు, చిన్నారులు ఎంతో వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగను సంపూర్ణంగా నిర్వహించుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



బతుకమ్మ పండుగకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చీరలను పంపిణీ చేయకుండా మహిళలను అవమానించారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనను ఇప్పటి ప్రజా ప్రభుత్వ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సబ్బండ వర్గాల ప్రజలు ప్రజా ప్రభుత్వం పాలన తీరుపై మండిపడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండా, మండల రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొనకంచి నాగరాజు, రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ఇటికాల శ్రీనివాసరావు, మూడావత్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# వీధుల వెంట చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి

## -పారిశుధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి,

## -డీఎల్పీవో టి.రాంబాబు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పారిశుధ్య పనుల పట్ల అప్రమతంగా ఉండాలని డీఎల్పీవో టి. రాంబాబు ఆదేశించారు. స్థానిక మేజర్ పంచాయతీ లో పారిశుద్ధ్యం పనుల ను శుక్రవారం చేయించారు. మండల కేంద్రంలో డివైడర్ లో పేరుకపోయిన చెత్త చెదారం ను తొలిగించే పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనుల చేపట్టారు.ప్రధాన సెంటర్ డివైడర్ లో పెరిగిన చెత్త చెదారం ను సిబ్బందితో తొలిగించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మేజర్ పంచాయతీ లో పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు.చెత్తను ఎప్పటికప్పుడు తొలిగించాలని ఆదేశించారు. ఎక్కడా కూడ చెత్త చెదారం కనిపించకుండా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని కట్టేసి బంగారపు చైన్ చోరీ చేసిన దొంగలు

## – సుమారు మూడు కాసుల బంగారపు గొలుసు చోరీ

సత్తుపల్లి మేజర్ / వేంసూర్ సూర్య న్యూస్. ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిని టార్గెట్ చేసిన దుండగులు ఒంటిపై ఉన్న బంగారం ను ఎత్తుకెళ్లారు. చేతులు కట్టేసి,నోట్లో గుడ్డలు కుక్కి అపహరించిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామనికి చెందిన రామిశెట్టి రాములమ్మ అనే వృద్ధురాలు ఒంటరిగా గ్రామం లోని బిసి కాలనీ లో నివసిస్తుంది. తన కొడుకు కూతురు జీవనోపాధి కోసం వేరే గ్రామాలలో తమ కుటుంబాలతో వేర్వేరు చోట్ల ఉంటున్నారు. వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తూ మెడలో బంగారపు గొలుసు ఉండటం చుసిన దుండగులు శుక్రవారం తెల్లవారుజామున ఒంటిపై ఉన్న సుమారు మూడు కాసుల బంగారపు గొలుసును అపహరించారు.తెల్లవారుజాము సమయం లో గుర్తు



తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి నోట్లో గుడ్డలు కుక్కి,చేతులు కట్టేసి మెడలోని బంగారపు గొలుసును ఎత్తుకెళ్లారని కత్తి చూపించి బెదిరించారని,బంగారపు గొలుసు తీసుకుని బైక్ పై పారిపోయారని తెలిపింది .వృద్ధురాలికి గొంతు వరకు గుడ్డలు కుక్కటం తో స్వరపేటిక గట్టిగా చేతులు కట్టేయటం చేతికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. చేతులకు కట్టిన కట్లను ఉడతీసుకుని కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు వచ్చారని బాధితురాలు తెలిపింది. వృద్ధురాలు ఇంటి ముందు గత కొన్ని నెలలు గా మూసేసిన హోటల్ లో కొంతమంది రాత్రిపూట మద్యం సేవిస్తున్నారని వారే ఈ దోపిడీకి పాల్పడి ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. బాధితురాలు వేంసురు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వృద్ధురాలి ఇంటిని యస్ఐ వీర ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# టీవీ మెకానిక్ "తల్లపురెడ్డి" కన్నుమూత



వైరా సూర్యమేజర్ న్యూస్:– వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన ప్రముఖ రేడియో మరియు టీవీ టెక్నీషియన్ తల్లపురెడ్డి సత్యనారాయణ రెడ్డి (75)స్వగృహంలో అస్వస్థకు గురై శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు.ఆయన 1970 నుండి రేడియో టీవీ యాంప్లిఫైర్ మెకానిజం చేస్తూ ఎందరికోవృత్తి విద్య నేర్పించారు.ఆయనకు ఒక కుమారుడు,కుమార్తె.ఆయన మృతికి పాలేటి నరసింహారావు,ఎక్కిరాల శీను, సయ్యద్ అతావుల్లా,సయ్యద్ అహ్మద్,శ్రీను,ప్రసాద్,శేఖర్ తదితరులు ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కుట్టు మిషన్ శిక్షణ మహిళకు ఆర్థిక భరోసా

**-మహిళా సంఘం నాయకురాలు మలసాని శకుంతల**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కుట్టు మిషన్ శిక్షణ మహిళలకు ఆర్థిక భరోసాని,భద్రతను కల్పిస్తుందని ప్రముఖ మహిళా సంఘం నాయకురాలు మలసాని శకుంతల అన్నారు. గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం కొనసాగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి.కెవి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. వృత్తి శిక్షణ ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. తద్వారా కుటుంబ ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చున్నారు. మహిళలు స్వయం సమృద్ధి,ఆర్థిక పరిపుష్టి సాధించడానికి వృత్తి శిక్షణ కేంద్రాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆసక్తి కలిగిన ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.టైలరింగ్ శిక్షణతో పాటు మహిళలు సాధికారత సాధించేందుకు ఉపయోగపడే జ్యూట్ బ్యాగుల తయారీ, సబ్బులు,సరుపు, విస్తరాకులు తయారీ వంటి చేతివృత్తులను కూడా నేర్చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లను ఎన్జీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కొంగర ప్రభావతి,ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు బలుసు ప్రమీల,మందుల స్రవంతి,ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి,ఎన్జీఆర్ ట్రస్ట్ చైర్మన్ ఏటుకూరి రామారావు, ఫౌండేషన్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఇన్స్ట్రక్టర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బిజెపి నాయకుల మొసలి కన్నీళ్ళు కాదు, కేంద్రం నుండి నిధులు యిప్పించండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం వరద బాదితులను ఆదుకోవడంలో బిజెపి నాయకుల మొసలి కన్నీళ్ళు కాదు ముందు కేంద్రం నుండి నిధులు యిప్పించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లాలో ఆగస్టు 30, 31 తేదీలలో వచ్చిన మున్నేరు, ఆకేరు, బుగ్గవాగు, పాలేరు వరదల వలన 22 వేల కుటుంబాలు సర్వం కోల్పోయారు. ఖమ్మం నగరంలో, పరిసర ప్రాంతాల్లో 10 వేల కుటుంబాలు నీటి మునిగాయి. కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు, కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలు పర్యటనలు చేశారు. ఆదుకుంటామంటూ ఓదార్పు మాటలు చెప్పారు. ఇప్పటికి వరకు పైసా సహాయం అందించ లేదు.రాష్ట్ర ప్రభుత్యం అంచనా వేసి 11500 కోట్లు సహాయం కోరితే, 140 కోట్లు ఇచ్చి బిచ్చం చేసినట్లుగా వేసి చేతులు దులుపుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్యం ఖమ్మం, తెలంగాణ పట్ల వివక్ష చూపించిందన్నారు. బిజెపి ఎం.పి ఈటల రాజేందర్ ఖమ్మం వరద బాధిత ులకు సహాయం అందించటం లేదని మాట్లాడటం విడ్డూరమని అన్నారు. ఈటల రాజేందర్ కు ఖమ్మం జిల్లా ప్రజలపట్ల సానుభూతి, ప్రేమ ఉంటే కుటుంబానికి 3లక్షల కనీస సహాయం అందించి, మాది కపట ప్రేమకాదని నిరూపించుకోవాలని సవాల్ విసి రారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం బాదిత ప్రజలకు సహాయం చేయటంలో కూడా కుటిల రాజకీయలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. సోల్లు కబుర్లు, మొసలి కన్నీళ్ళు ఆపి ఖమ్మం బాధిత ప్రజలకు సహయం అందించండని డిమాండ్ చేశారు.

# పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని నాయకన్ గూడెం , ఈశ్వర మాదారం గ్రామాలను శుక్రవారం మండల వ్యవసాయ శాఖ, అధికారి సందర్శించారు. గ్రామంలో సాగు చేసిన వరి పొలాలను వారు సందర్శించి రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.గ్రామాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు మరియు కంకి నల్లి సోకుతుందని గమనించి. రైతులు తీసుకోవాల్సిన మెలకువలు వివరించారు ఈ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడుఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీఎమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ,పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ ,ఈవిధంగా చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని తెలిపారు. కంకినల్లి ఆశించినట్లైతే మొదటగా ఆకులపై నలుపు రంగు మచ్చలు ఏర్పడతాయని, ఆ తర్వాత గింజలపై నలుపు రంగు మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కంకి నల్లి ఎక్కువగా చిరు పొట్ట దశ నుండి ఈనికి దశ మధ్యలో ఆశించి నష్టం కలగ చేస్తుందని తెలిపారు. దీని నివారణకు స్పైరోమెసిఫిన్ ఒక మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకంగూడెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఏనుకూరు మండలం పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ అధ్యక్షతన ఈ కార్యవర్గం జరిగింది. మండల అధ్యక్షుడిగా బానోతు రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాంకీ, ఉపాధ్యక్షుడిగా కొంగ్రు మాధురి, జనరల్ సెక్రటరీగా కంచర్ల కోటేశ్వరరావు, కోశాధికారిగా పోలగాని భార్గవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా లాకావు సురేష్, మహిళ అధ్యక్షురాలుగా గొడ్ల సునీతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సూర్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు రోజా, దీప్తి, పుష్పరాణి, మైబూబి, ఆసిఫ్, సుస్మిత, రాంప్రసాద్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ హుండీ లెక్కింపు

**-మధిర శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఉండి ఆదాయం రూ.88,323/- లు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా మధిర మండలం మధిర పట్ట ణంలో వెంచేసియున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు దేవాదాయ శాఖ ఖమ్మం విభాగం ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ పరిశీలకులు యం అనిల్ కుమార్ సమక్షంలో శుక్రవారం హుండీని లెక్కించారు. హుండీని లెక్కించగా రూ. 88 వేల 3 వందల 23 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి సి హెచ్ రామకోటేశ్వరరావ్ ఆలయ అర్చకులు హరి రావిశాస్త్రి, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి క్రీడలలో ప్రతిభ చాటిన భరత్ విద్యార్థులు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మండల స్థాయి,జోనల్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తల్లపురెడ్డి రమ్య,బాజినేని చంద్రిక,వేమిరెడ్డి లాస్య లను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో గోల్డ్ మెడల్స్,మేమంటోలని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కోటేశ్వంరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి,పీఈటీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అభినందించారు.

# సింగరేణి(కారేపల్లి)సాకార సంఘంలో అందుబాటులో ఎరువులు..

## -రుణాలు రెన్యూవల్‌తో వడ్డీ రాయితీ..






**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్18) మండల కేంద్రంలోని సాకార సంఘంలో రైతులకు అందుబా టులో వివిధ రకాల ఎరువులను అందుబా టులో ఉంచినట్లు సాకార సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం సాకార సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. సాకార సంఘంలో యూరియా ,20 .20.0.13, డీఏపీ, 10.26.26,14.35.14 అందుబాటులో ఉంచావ న్నారు. కావల్సిన రైతులు ఆధార్ కార్డుతో నేరుగా సంప్రదించాల న్నారు.(సొసైటీ)సాకార సంఘంలో రుణాలు తీసుకోని రెన్యూవల్ చేయించు కోని రైతులు తప్పని సరిగా వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేయించుకో వాలని సూచించారు. రెన్యూవల్ చేయించుకున్న రైతులకు వారు కట్టిన 7శాతం వడ్డీలో 3శాతం వడ్డి రాయితీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.3శాతం వడ్డీ రాయితీ కోసం రైతులు తప్పని సరిగా ఆధార్ కైవైసీ ని సొసైటీలో చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమ ంలో డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, పోతురాజు రమేష్,కార్యదర్శి బల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు అక్రమంగా నిల్వ లేకుండా చూడండి -డి సీ పీ

## - వేంసూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు




**సత్తుపల్లి సూర్య / వేంసూరు మేజర్ న్యూస్:**

వేంసూరు పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిశ ీలను పరిశీలించా రు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీ ులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న దీపావళి పండుగ దృష్ట్యా నివాస ప్రాంతాలలో పెద్దమొత్తంలో టపాసులు అక్రమంగా నిల్వ లేకుండా చూడాలని ఎస్‌హెచ్‌ఓ, సెక్టార్ ఇంచార్జ్ లను ఆదేశించారు. దీపావళి దుకాణాల కోసం అనుమతి ఖచ్చితంగా తీసుకోవాలని అన్నారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షిత మైన ,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు.పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయో గాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

## -నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తామని ఉన్నతి విద్యా మండలి చైర్మన్ ప్రకటించడం తగదు

## -రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ

## -ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ

**ఖమ్మం -సూర్య మేజర్ న్యూస్**

జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. యూనివర్శిటీలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటు న్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయిం చకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నిం చారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివ ర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన




పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, దార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తొత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్గేవార్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత ్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నదని అయన అన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఏ ఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సాయి కార్యదర్శులు శివ నాయక్ వంశీ నాయకులు రాకేష్ ప్రతాప్ సునీల్ రోహిత్ నరేష్ గోపి సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి.....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా డైరీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మధిర అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేసుకొని దసరా పండుగ నాడు ఎర్రుపాలెం మండలంలో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాల శీతలీకరణ యూనిట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా డైరీ, ఎర్రుపాలెం మండల మహిళా సమాఖ్య గ్రామంలో పాలు సేకరించి విజయ డైరీ కి తరలించడం జరుగుతుందని, వీరికి సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయడం జరుగుతుందని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో పాల ఉత్పత్తి పెంచే దిశగా గేదె, గడ్డి షెడ్డు ఉన్న పాడి రైతులకు పాడి పశువులు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ పరిధిలోని ఐదు మండలాల్లో ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సర్వే నిర్వహించి పాడి రైతులను గుర్తించారని, వీరికి పశువులు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ లోపు పాడి రైతులకు పశువులు పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని, పాల ఉత్పత్తిని అంచనా వేస్తూ దానికి తగిన విధంగా పాల సేకరణ కేంద్రాలు, ఇతర సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో పాల ఉత్పత్తి అధికంగా ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇక్కడి నుంచి బి.ఎం.సి పాల తరలింపు రూట్ లను గుర్తించాలని అన్నారు. పాల ఉత్పత్తికి అనుగుణంగా పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం క్రింద పాల సేకరణ కేంద్రాలకు, పాల శీతలీకరణ కేంద్రాలకు అప్రోచ్ రోడ్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 48 గంటల్లో చెల్లింపులు చేస్తే మన దగ్గరే అధికంగా పాడి రైతులు పాలు పోసే




అవకాశం ఉంటుందని, దీనికి తగిన విధంగా పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో 5, 6 గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఉండాలని, ప్రభుత్వ స్థలాల్లో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. విజయా డైరీ గవర్నింగ్ బాడీ పనితీరును పరిశీలించి అదేవిధంగా ఇందిరా మహిళా డైరీ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణుమనోహర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. మొహమ్మద్ నూరుద్దిన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్లకు జీతాలు ఇవ్వాలి

**ఈ నెల 22న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్ల సమస్యలపై దీక్ష**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** పాల్వంచ మున్సిపాలిటీలో కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ కోరారు. స్వచ్ఛ భారత్ డ్రైవర్లు హెల్పర్లతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ జీతేష్.వి.పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్ల జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, అన్ని మున్సిపాలిటీలలో మున్సిపాలిటీ ద్వారా జీతాలు చెల్లిస్తూ పాల్వంచలో మాత్రం ఇంటింటికీ నెలకు రూ.50 వసూలు చేసుకొని డబ్బులు తీసుకోమనగా చాలా మంది ఇంటి యజమానులు డబ్బులు ఇవ్వక కొంతమంది ఇచ్చిన వారి కనీస అవసరాలకు సరిపోవడం లేదని, కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్‌కుమార్, కాకటి హుస్సేన్, రాయల పార్వతి, బత్తుల వెంకటేశ్వరమ్మ, దేవాళ్ళ రమణ, వేముల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గోడను ఢీ కొట్టి పల్టీ కొట్టిన లారీ

**త్రుటిలో తప్పిన పెను ప్రమాదం**





**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –** అతివేగంగా వచ్చిన లారీ స్కూలు గోడను ఢీ కొట్టి పల్టీ కొట్టిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలోని జాతీయ రహదారిపై ఉన్న మూలమలుపు వద్ద శుక్రవారం వియ్యం బంజర్ నుంచి చంద్రుగొండ వైపు కంకర్ లోడుతో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా ప్రహరీ గోడ పూర్తిగా దెబ్బతింది. స్కూలు విడిచిన 10 నిమిషాల తర్వాత ఈ ప్రమాదం జరగడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. లేకపోతే పెను ప్రమాదం సంభవించి ఉండేదని గ్రామస్తులు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ నరేష్





**ఘనంగా సన్మానించిన గ్రామస్తులు**

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని రామంజి గూడెం పంచాయతీ తునికిబండల గ్రామంలో గత పదకొండు సంవత్సరాలుగా సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా విశేషసేవలు అందించినటువంటి ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ నరేష్ బదిలీపై వెళ్లిన నేపథ్యంలో గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు సన్మాన కార్యక్రమానికి మండల విద్యాధికారి కే.శాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ గ్రామ పెద్దలు లక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను చక్కటి, క్రమశిక్షణతోపాటు, విద్య, క్రీడారంగాలలోరాణించేందుకు విశేష కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులు నరేష్ చేసిన సేవకు గాను ప్రాథమిక పాఠశాలను మోడల్ స్కూల్ గా ప్రకటించడం జరిగిందని అందుకుగాను రెండు ఉత్తమ అవార్డులను [illegible] అందించిందన్నారు. వారి సారథ్యంలో ఆరుగురు విద్యార్థులు హకీంపేట క్రీడా పాఠశాలలో సీట్లు సాధించారని, గురుకులంలో సీట్లు సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్ది విద్యార్థులకు చదువుపై ఆసక్తిని కలిగిచారన్నారు ,విద్యార్థుల పట్ల అమితమైన ప్రేమ అలాగే తాను చేస్తున్న వృత్తిపై అంకితభావం ఆయనను విద్యార్థులకే కాకుండా గ్రామస్తులకు కూడా సొంత మనిషి అయ్యాడన్నారు. ఉపాధ్యాయులు నరేష్ మా పాఠశాలను వీడి వెళ్లడం ఎంతో బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లడం సాధారణమేనని తాను ఎక్కడ ఉన్నా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోగ రాంబాబు, ముత్తయ్య, వీరన్న, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి**




**బూర్గంపహాడ్, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో శనివారం జరిగే జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ క్యాడర్ను సన్నద్ధం చేసేందుకు, పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నిర్వహించ తలపెట్టిన సమావేశానికి మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 11 గంటలకు పార్టీ సమావేశం ప్రారంభమవుతుందని, ఈ సమావేశానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందరు హాజరవుతారని, ఈ సమావేశానికి మండలంలోని మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, సహకార సంఘ అధ్యక్షులు, యువజన కమిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల బాధ్యులు, టీబీజీకేఎస్, బీఆర్టీయూ నాయకులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజాతంత్ర మహిళా సంఘ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**మాచర్ల భారతి, మెరుగు రమణ**




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 21, 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరుగు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఐద్వా రాష్ట్ర నేత మాచర్ల భారతి, జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సంధ్యలు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఐద్వా కార్యాలయంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై హింస అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళ హక్కుల రక్షణకై పోరాడదామన్నారు. రోజూ రోజు మహిళలపై అత్యాచారాలు జరుగు తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపడంలో విఫలం చెందుతున్నరన్నారు. మునిగంటి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సభలో తాళ్లూరి పద్మ, పుల్లూరి లక్ష్మీ, ఉమా, కాంతమ్మ పాల్గొన్నారు.

## నేడే జిల్లా స్థాయి న్యాయవాద శిక్షణ తరగతులు

**ప్రారంభించనున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం బార్ అసోసియేషన్ సౌజన్యంతో అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఎఐఎల్‌యు) ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా స్థాయి న్యాయవిజ్ఞాన తరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించనున్నారు. ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ – నూతన మేజర్ చట్టాలు అనే అంశాన్ని హైదరాబాదుకు చెందిన సీనియర్ న్యాయవాది, ఎలక్ట్రానిక్ ఏవిడెన్స్‌లో అత్యంత నిపుణుడు అయిన సి.వి.ఎల్.ఎన్.మూర్తి, మహిళల రక్షణ చట్టాలపై న్యాయ విద్య బోధకురాలు, ఖమ్మంకు చెందిన న్యాయవాది అయిన వావిలాల ఆశయ, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏ.ఐ.ఎల్.యు. రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ బోధిస్తారు. జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం, మణుగూరు, దమ్మపేట బార్ అసోసియేషన్ల పరిధిలోని న్యాయవాదులు ఈ శిక్షణ తరగతులు హాజరు కానున్నారు.

## గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**వైద్యాధికారి సంఘమిత్ర**



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో గర్భిణీలకు మండల వైద్యాధికారి సంఘమిత్ర శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని నెలకు ఒకసారి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనల మేరకు తగు జాగ్రత్తలు పాటిస్తూ మందులు వాడాలని సూచించారు. ఏదైనా సమస్య అనిపిస్తే వెంటనే ప్రాథమిక వైద్యశాలకు వచ్చి వైద్యులను సంప్రదించాలన్నారు. రమాదేవి, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంలో వచ్చిన నగదును బాధితునికి అందజేసిన ఈవో



**బూర్గంపహాడ్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఏటీఎంలో డ్రా చేసిన నగదును బాధితునికి అందజేసిన సంఘటన శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో జరిగింది. పాత చెందిన చెలికాని అఖిల్ ఈ నెల 7న ఏటీఎంలో రూ.10వేలు డ్రా చేశాడు. ఎంతకీ డబ్బులు రాకపోవడంతో వెళ్లిపోయాడు. ఆ తర్వాత పంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న భూక్యా ప్రవీణ్ నగదు కనిపించడంతో వాటిని తీసుకుని సామాజిక మాధ్యమాల్లో విషయాన్ని పోస్టు చేశాడు. అయితే బాధితుడు పంచాయతీ కార్యాలయానికి రావడంతో అతనికి రూ. 10వేల నగదును బిల్ కలెక్టర్ ద్వారా ఈవో కంది మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డిలు కలిసి అందజేశారు. నగదు అందించిన ప్రవీణ్ ను పంచాయతీ సిబ్బంది, అభినందించారు.

# పిడిఎస్‌యు 50 వసంతాల మేఘగర్జన, పోరాట స్ఫూర్తి సభల పోస్టర్స్ ఆవిష్కరణ

### పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షురాలు కె.సింధు




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 21 న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తి చేసుకున్న సందర్భంలో జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మేఘగర్జన సభను, ఈ నెల 25న తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో ఆర్ట్స్ కళాశాలలో జరిగే పోరాట స్ఫూర్తి సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు కె.సింధు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కొత్తగూడెంలో డిగ్రీ కళాశాల నందు పోస్టర్స్ ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పిడిఎస్‌యు తన మొదటి మహాసభను 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించుకున్నదని తెలిపారు. ఈ నెల 12,13 తేదీలతో పిడిఎస్‌యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా 50 సంవత్సరాల తన ప్రయాణంలో శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపన లక్ష్యంగా పోరాటాలను నిర్వహిస్తూ, విద్యా రంగంలో మౌలిక వసతులకై పోరాటాలు నిర్వహిస్తూ తాత్కాలిక సమస్యలపై ఎన్నో విజయాలను సాధించిందన్నారు. ముఖ్యంగా విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణను వ్యతిరేకిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని ఈ తరుణంలో అనేక ఆటు – పోట్లను నిర్బంధాలను ఎదుర్కొన్నదని నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల పక్షాన నిలుస్తూ నిస్వార్థంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 21, 25 తేదీల్లో నిర్వహించే మేఘగర్జన, పోరాటస్ఫూర్తి సభలను పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్, తరుణ్, వినయ్, గౌతమి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం 29 ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** జీవో నెంబర్ 29 రద్దు పరచాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయం ఎదురుగా జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 29 వల్ల గ్రూప్ వన్ అభ్యర్థులకు విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారానే ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. గ్రూప్ 1 పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి నిర్వహించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో అగ్రవర్ణాలకు పట్టంకట్టాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ గ్రూప్–1 అభ్యర్థులు హైకోర్టులో దాదాపుగా 20 కేసుల వరకు వేసి ఉన్నారు. కానీ వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా హడావిడిగా ఈ గ్రూపు వన్ పరీక్షలను ఎలాగైనా నిర్వహించాలని పట్టుదలతో ముందుకు వెళ్లడం చాలా సిగ్గుచేటు ఒకవైపు అభ్యర్థులు హైకోర్టులో వేసిన కేసులు క్లియర్ అయిన తర్వాతనే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తా ఉంటే మరోవైపు ఈ రాష్ట్ర ప్రభుత్వం తన పంతాన్ని నెగ్గించుకోవడం కోసం అభ్యర్థులను బలి చేస్తుందన్నారు. అగ్రవర్ణాలకు ఈ రాష్ట్రంలో 6 శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు సామాజికంగా వివక్షతకు గురి అయిన



కులాలకు విద్యాపరంగా సామాజికంగా వెనుకబడిన కులాలకు రాజ్యాంగ నిర్మాతలు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసింది రిజర్వేషన్ ఇవాళ ఎస్సీ ఎస్టీ బీసీలకు దక్కకుండా చేస్తున్నారు. ఈ ఈ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఉపయోగించుకొని నేటి వరకు ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరినీ ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ డబ్ల్యూ ఎస్ టికెట్లు జారీ చేశారా లేదా అని నిగ్గు తేల్చాలి. అక్రమంగా సర్టిఫికెట్ పొందిన వారికి ఉద్యోగం నుంచి తొలగించి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. ఆ సర్టిఫికెట్ జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నేటి వరకు వారు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలి. ఆయా స్థానాలలో ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే ఒకటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు నిలిపివేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్‌నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజునాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, పవన్, రమేష్‌నాయక్, పవన్‌నాయక్, దేవేందర్‌నాయక్, సురేష్‌నాయక్, బాలునాయక్, పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు యువత బానిసలు కావొద్దు

### సరైన పత్రాలు లేని ద్విచక్రవాహనాలు స్వాధీనం

### కార్డెన్ సెర్చ్‌లో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్



**బూర్గంపహాడ్, సూర్య (మేజర్‌న్యూస్) –** మత్తు పదార్థాలకు యువత బానిసలు కావొద్దని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున పారిశ్రామిక ప్రాంతమైన సారపాక గాంధీనగర్లో ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గాంధీనగర్లో అనుమానితులుగా ఉన్న ప్రతి ఇంటిని పరిశీలించి డాగ్స్క్వాడ్తో తనిఖీలు చేయించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానితుల వివరాలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులనుద్దేశించి డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని, అనుమానిత వ్యక్తులు కనబడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాలు సరైన పత్రాలు లేకుండా ఎవరూ కొనుగోలు చేయవద్దని, కాలనీవాసులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ 210 ఇళ్లను సోదాచేయగా మొత్తం 210 ఇళ్లను సోదాలు చేయగా ఎలాంటి పత్రాలు లేని 23 ద్విచక్రవాహనాలు, మూడు ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో పాల్వంచ సీఐ వినయ్ కుమార్ బూర్గంపహాడ్, ములకలపల్లి, పాల్వంచ రూరల్, కొత్తగూడెం టౌన్ ఎస్సైలు రాజేష్, కిన్నెర రాజశేఖర్, సురేష్, విజయ టాస్కోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సై జలకం ప్రవీణ్ లతో పాటు ఏఎస్సైలు, మహిళా ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు, 70 మంది. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ప్రకటించాలి




### పత్తి క్వింటాకు 10 వేలు ఇవ్వాలని డిమాండ్

### తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐపీకేఎస్ ధర్నా

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసారు. ధర్నాను ఉద్దేశించి అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పండించిన పంట చేతికొచ్చే సమయంలో మార్కెట్ లో దళారుల చేతిలో మోసపోతున్నారని అన్నారు.ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని చూస్తే పెట్టుబడికి తెచ్చిన అప్పు తీర్చలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే పంటకు మద్దతు ధర కల్పించాలన్నారు. రైతులు ప్రధానంగా పండించే పత్తి పంట క్వింటాకు 10 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మొక్కజొన్నకు క్వింటాకు 3500 ఇవ్వాలని కోరారు. జూలూరుపాడులో ఉప మార్కెట్ ను శాశ్వత మార్కెట్ చెయ్యాలని డిమాండ్ చేసారు. రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎదలపురం గోపాలరావు,రైతు సంఘం జిల్లా నాయకులు లింగాల వీరభద్ర, మండల నాయకులు రాయల సీద్దు, ఎం కృష్ణయ్య, పైద్ద వెంకటేశ్వర్లు, ఇరప రాజు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షురాలు వెంకటమ్మ, గోపమ్మ, మండల నాయకులు సోడెం నరసింహారావు, కృష్ణ, కల్తీ శేఖర్, తాటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్.సాయి

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్‌న్యూస్) –** విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్.సాయి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్రంలోని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఫీజు రియంబర్స్మెంట్ నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్నాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన విద్యార్థుల బాధలను అర్థం చేసుకొని ఎనిమిది వేల కోట్ల రియంబర్స్మెంట్ను ఫీజును వెంటనే విడుదల చేయాలని



డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో రాష్ట్రంలో ఉన్న చిన్న తరహా ప్రైవేటు జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలు మూతపడే పరిస్థితి నెలకొందనిఅన్నారు. ఇంటర్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థుల సర్టిఫికెట్లు ఆ యొక్క ప్రవేటు కళాశాలలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు అప్పులు చేసి మరి ఫీజులు చెల్లిస్తూ పై చదువులకు పంపించాల్సిన పరిస్థితి నెలకొందని కనీసం కేంద్ర ప్రభుత్వం చెల్లించే ఎస్టీ, ఎస్సి ఫీజు రీయింబర్స్మెంట్ ను సైతం చెల్లిస్తూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని ప్రతి ఏడాది ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు లేకుండా చూడాలని వారు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు విష్ణు, ప్రవీణ్, జగదీష్ పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ సమావేశం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** నేడు కొత్తగూడెంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ సమావేశం ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ లో నిర్వహించబడునని జిల్లా పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు టేకులపల్లి పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ శుక్రవారం తెలిపారు. రెండు, మూడు నెలలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడరును సిద్ధం చేయడానికి, అందరం కలిసి కష్టపడి పార్టీకి పూర్వ వైభవం, తీసురావడానికి సిద్ధపడాలని తెలియజేయుటకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు,సహకార సంఘాల అధ్యక్షులు ,రైతు సమన్వయ కమిటీ చైర్మన్లు, వార్డు సభ్యులు, మహిళా అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, బీసీ ,ఎస్టీ సంఘాల అధ్యక్షులు, మైనార్టీ కమిటీల అధ్యక్షులు , సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, వివిధ స్థాయిలో పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి.గాయత్రి .రవి, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరావు, బానోత్ హరిప్రియ ,తాటి వెంకటేశ్వర్లు, వనమా వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ దిండిగాల. రాజేందర్, సీనియర్ నాయకులు రాంప్రసాద్, మనేరామకృష్ణ ,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోదెబోయిన.బుచ్చయ్య లు హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులకు ఘనంగా సన్మానం

### ఖమ్మం జిల్లా మహాసభ అభివృద్ధికి వనమా సూరి కృషి అభినందనీయం

### జిల్లా అధ్యక్షులు దారా రమేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) -**ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పలువురు వైశ్య ప్రముఖులను ఘనంగా సత్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు ధార రమేష్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పొలిటికల్ కమిటీ చైర్మన్ కొదుమూరి.కోటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దారా ధీరజ్ లకు ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చారు గుండ్ల నరసింహమూర్తి లు మెమెంటులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల పదవీకాలంలో వనమా సూరి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంఘ అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమన్నారు.సభ్యత్వ నమోదులో పట్టణ కమిటీ సహకారంతో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచడానికి సూరి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.

# జీవో నెంబర్ 76 పథకాన్ని వెంటనే అమలు చేయాలి

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జీవో నెంబర్ 76 పథకాన్ని వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ అన్నారు.ఈ మేరకు కొత్తగూడెం తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ జీవో నెంబర్ 76 పథకాన్ని ఎలక్షన్ల పేరు చెప్పి సంవత్సర కాలం గడుస్తున్న ఈ పథకం ముందుకు తీసుకువెళ్ల లేకపోవడం ప్రజా ప్రతినిధుల వైఫల్యమేనా అని అన్నారు. ఈ పథకాన్ని 2023 వ సంవత్సరమునందు ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారులకు కూడా ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున సూచించడం జరిగిందన్నారు. పట్టాలు వచ్చినవారికి బౌండరీలు తప్పులను (సవరణ) చేసుకునే విధంగా జీవోలో మార్పులు తీసుకురావాలని ఎడిట్ ఆప్షన్ ను అమలు చేయాలని అన్నారు.ఉమ్మడి ఆస్తిని ఒకే వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేయడం వలన ఆ కుటుంబ సభ్యులు అన్నదమ్ములు లేదా అక్కాచెల్లెళ్లు తీవ్రమైన అసౌకర్యానికి గురి అవుతున్నారు ఒక వ్యక్తిపై ఆస్తి ఉండడం వలన ఆ ఆస్తిని ఆ వ్యక్తి అమ్ముకోవడం జరుగుతా ఉంది తద్వారా మిగతా సభ్యులు నష్టపోవడం జరుగుతుంది అందువలన పట్టా జారీ చేసే ముందరనే తగినటువంటి విచారణ జరిపి ఉమ్మడి ఆస్తులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు యశ్వంత్, ఉపాధ్యక్షురాలు అన్నపూర్ణ,స్వామి మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 వసంతాల మేఘ గర్జన , పోరాట స్ఫూర్తి సభల పోస్టర్ఆవిష్కరణ




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలోజాతీయ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 21న మేఘ గర్జన సభను, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 25న పోరాట స్ఫూర్తి సభను నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు.దీనిలో భాగంగా ఈ సభలను విజయవంతం కొరకు టేకులపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించినట్లు నాయకులు తెలిపారు. జిల్లా నాయకుడు బి భరత్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం మొదలుకొని, నేటి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో గత 50 సంవత్సరాలుగా విప్లవ విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్య సాధనకై, సమాజ లక్ష్యంతో సామ్రాజ్యవాద వ్యతిరేకిగా నిలుస్తూ విద్యా కార్పొరేటీ కరుణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణను వ్యతిరేకిస్తూ పోరాటాలు ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సభలకు పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో, డి.అరుణ్, రవితేజ,చరణ్ ,గౌతమి, శ్రీజ,ప్రియాంక, కావేరి తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల సమావేశం

### జాతీయ ఆదివాసి అఖిలపక్షం ప్రజా సంఘాలు

### చందా లింగయ్య దొర పిలుపు



**కరకగూడెం, సూర్య (మేజర్న్యూస్) -** భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మణుగూరు నిర్మాణానికై గతంలో భూసేకరణ చేశారు. భూ నిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదని నిర్వాసితులు వాపోతున్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు దశాబ్ద కాలం పూర్తవుతున్నప్పటికీ భూ నిర్వాసితుల ప్యాకేజీ ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం భూమి కోల్పోయిన వారికి సరైన న్యాయం ఇప్పటివరకు జరగలేదు. నిర్వాసితులంతా భవిష్యత్ కార్యాచరణకై సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంతమైన చిక్కుడు గుంట గ్రామంలో సభ ఏర్పాటుపై సంసిద్ధమైనారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్, జాతీయ ఆదివాసి సంఘ అధ్యక్షులు చందా లింగయ్య దొర ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర ఆదివాసి సంఘాల జేఏసీ అధ్యక్షులు గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, తుడుందెబ్బ రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు వట్టం ఉపేందర్ వట్టం నారాయణ, తుడుం దెబ్బ రాష్ట్ర సలహాదారు పొడుగు శ్రీనాథ్, రాష్ట్ర ఆదివాసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసి సేన నాయకపోడు సంఘం ఆదివాసి ఉద్యోగ, ఉపాధ్యాయ, పవర్ ప్లాంట్ ఉద్యోగ సంఘ నాయకులు హాజరై బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయడానికి సిద్ధమైనట్లు తెలిపారు.

# ఓపెన్ కాస్ట్‌లో విలీనసభ కరపత్రం విడుదల



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 20నహైదారబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాలని మండలంలోని కోయగూడెం ఓపెనకాస్ట్ లో కరపత్రం విడుదల చేసినట్లు నాయకులు శుక్రవారం తెలిపారు. బాడీ బండ్ల జంక్షన్ వద్ద, టియుసిఐ లో ఐఎఫ్ టియు విలీనమహాసభ కరపత్రం పంచుతూ ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా కమిటీ కార్యదర్శి. జరుపుల సుందర్ తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న లు మాట్లాడారు .దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల, యాజమానుల అణచివేత దోపిడీ పెరుగుతున్నదన్నారు. కార్మిక వర్గ ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి, దేశవ్యాపిత సంఘ నిర్మాణానికి ఐఎఫ్టియు పరితపించిందని, నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించిందన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, ఉపేందర్, రమేష్ ,మోహన్ ,ప్రవీణ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో బోర్ వేయించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు

### సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీత లక్ష్మీ,మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి,వార్డ్ కౌన్సిలర్ సూచనల మేరకు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ ,గొల్లగూడెం వార్డు ప్రజల ఆకాంక్ష వార్డులో కొత్త బోరును కొబ్బరికాయ కొట్టి స్టార్ట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం ప్రజా సేవకై అహర్నిశలు కష్టపడుతూన్నారన్నారు. కొత్తగూడెం ప్రజలకు ఎటువంటి ఆపద ఉన్న నేనున్నానంటూ ముందుకొచ్చి ప్రజల సమస్యలను విని వెంటనే తీరుస్తున్నారని ఎర్రజెండా పార్టీ ప్రజల పార్టీ అని ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానీ మియా, సుజాత, పహిమా, రాజేశ్వరి, భూలక్ష్మి, సాజిదా, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో కొండచిలువ

### భయాందోళనలో ప్రజలు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం రాత్రి సుమారు 5.6 అడుగుల కొండచిలువ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సుబ్బయ్య కాలనీ లో ప్రజలకు తారసపడింది. దింతో ప్రజలు భయాందోళనలతో గురి అయ్యారు. సమీపంలోనే ఉన్న పోలీస్ స్టేషన్ లోని పోలీసులు విషయం తెలుసుకొని వెంటనే స్నేక్ క్యాచర్ను పిలిపివేయడంతో కొండచిలువను చాకచక్యంగా పట్టుకున్నారు. భయాందోళనకు గురైన ప్రజలు ప్రమాదం తప్పడంతో ఊపిరి పిలుచుకున్నారు.

## వైద్య విద్య విద్యార్థికి ఆర్థిక సహాయం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసి హెల్ప్ లైన్(స్వచ్ఛంద సేవ సంస్థ) ఇల్లందు వారి ద్వారా భద్రాద్రికొత్తగూడెం జిల్లా, గుండాల మండలం, పాలగూడెం కి చెందిన ఆదివాసి వైద్య విద్యా కుసుమం వజ్జ వీర కుమారికి ఎంబీబీఎస్ చదువుల ఖర్చుల నిమిత్తం రూ 12 వేలు ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ లైన్ అధ్యక్షులు కుర్సం అంజయ్య, ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ ఆదివాసి యువత వీర కుమారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువుల కొరకు ప్రోత్సహించాలని చదువుకునే పేద విద్యార్థులకు ఆదివాసీ హెల్ప్ లైన్ ఎల్లవేళలా తోడ్పాటు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఊకే కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంబీబీఎస్ వైద్య విద్య అభ్యసించే స్థాయికి ఎదగడం గర్వకారణం అన్నారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయినప్పటికీ తమ కూతురును ఈ స్థాయి కి తీసుకు రావడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్లైన్ నిర్వాహకులు ఉపాధ్యాయులు పునెం బాలరాజు ,ఈసం శ్రీనివాస్,సత్యం,కల్తీ సాంబయ్య , అరేం రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 న అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఈనెల 20న నర్సంపేటలో నిర్వహిస్తున్నట్లు ఈ జనరల్ కౌన్సిల్ లో కవులు,కళాకారులు, రచయితలు,కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు జక్కం కొండలరావు, మెంతిన కొండలరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం టేకుల పల్లి మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశం లోవారు మాట్లాడారు. నర్సంపేటలో డప్పు, కోలాటం,డోలి, గొంగడి తదితర కళాకారులతో భారీ ప్రదర్శన జరగనుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బి. నర్సింగ్, సహాయ కార్యదర్శి వీరమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలుకల్పనకు ఏటీసీ కేంద్రాలు

### ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదు నుండి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యయనం చేసి అడ్వాన్స్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్ల గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, పిడి మెప్మా, జిల్లా విద్యాశాఖ సిబ్బందిని ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. కొత్తగూడెంలోని రామవరం, మణుగూరు ఐటిఐ భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాకు అధునాతన శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారని, 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో నిర్వహించే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసేందుకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు, ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 9533286852 కు కాల్ చేసి కానీ సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటిఐ కళాశాల జాయింట్ డైరెక్టర్ నగేష్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ నరసయ్య, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ల ప్రిన్సిపల్స్ రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## జూలూరుపాడులో శాశ్వత పత్తి మార్కెట్ ఏర్పాటు చేయాలి

### పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

### రైతు రుణమాఫి పూర్తి స్థాయిలో అమలు చేయాలి

### సిపిఎం మండల కమిటీ సభ్యులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత పత్తి మార్కెట్ ను ఏర్పాటు చేయ్యాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం పార్టీ కార్యాలయంలో బానోత్ ఇస్రా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల రైతులు పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తుంటారని తెలిపారు. పండిన పంటను రైతులు అమ్ముకోవడానికి శాశ్వత మార్కెట్ లేక దళారీలు అడిగిన ధరకు అమ్ముకుంటున్నారని, శాశ్వత మార్కెట్ కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకో లు చేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ప్రైవేటు స్థలంలో మార్కెట్ ను నిర్వహిస్తూ 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ శాశ్వత మార్కెట్ లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జూలూరుపాడు పరిసర ప్రాంత మండలాలకు చెందిన రైతులు కూడా పత్తిని విక్రయించేందుకు జూలూరుపాడు ఉప మార్కెట్ కే వస్తుంటారని, ప్రైవేట్ స్థలంలో ఉప మార్కెట్ ను ప్రభుత్వ స్థలంలో శాశ్వత మార్కెట్ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పత్తి రైతులను ఆదుకోవాలని కోరారు. శాశ్వత మార్కెట్ ఏర్పాటు ప్రభుత్వం జాప్యం చేస్తే రైతులతో కలసి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గడిదేసి కనక రత్నం, గార్లపాటి వెంకటి, వల్లమల చందర్ రావు, పద్దం సుగుణ, జల్లి రాధాకృష్ణ,తాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు అర్ధ శతాబ్ది ఉత్సవాలలో మధు రచించిన నాటిక ప్రదర్శనకు ఎంపిక




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** పిడిఎస్‌యు అర్ధ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 21న ఖమ్మంలో,24న హైదరాబాదులో నిర్వహించే సభలలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు రచించిన పిడిఎస్‌యు త్యాగాల చరిత్ర నాటికను ప్రదర్శించేందుకు ఎంపికైందని పూర్వపు పీడియస్సు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జడ సీతారామయ్య తెలిపారు. శుక్రవారం ఇల్లందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ఈనాటికను రిహర్సల్ చేశారని చాలా బాగా వచ్చిందని సీతారామయ్య అన్నారు. ఇందులో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ఎన్కౌంటర్ దృశ్యాన్ని కళ్లకు కట్టినట్టుగా ఉందన్నారు. శాస్త్రీయ విద్యాసాధన,సమసమాజ స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన పిడిఎస్‌యు 50సంవత్సరాల ఉద్యమ చరిత్రలో కామ్రేడ్స్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తో పాటు ఎంతోమంది నాయకులు,కార్యకర్తలు తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. ఈనాటిక విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొగ్గారపు వెంకన్న,ఎనగంటి చిరంజీవి,పి డి ఎస్ యు పూర్వ నాయకులు, కళాకారులు గౌని నాగేశ్వరరావు, ఏనుగుల ప్రకాష్, వై.జానకి,కొక్కు సారంగపాణి,మెంతిన కొండల్ రావు,చింత రజిత,ఎనగంటి లాజర్,బొమ్మెర్ల వీరన్న, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరప రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

### ఈనెల 28నచలో కలెక్టరేట్

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రామ్మూర్తి

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-** అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ పిలుపులో భాగంగా శుక్రవారం లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలో గంగమ్మ గుత్తే కొయ్య కాలనీలో కరపత్ర ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రామ్మూర్తి మాట్లాడుతూ గత 45 రోజులు అకాల వర్షాలతో రైతు సర్వస్వం పంటలను కోల్పోయారని వారిని ఉద్ద ప్రాతిపదికన ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 43,76,043 ఎకరాల్లో పత్తి పండిస్తున్నారని, దేశంలో అత్యధిక సాగు చేసే రాష్ట్రంగా తెలంగాణ మూడో స్థానంలో ఉందని, ఇంతటి ప్రాముఖ్యత ఉన్న పంటకి ఎకరాకు,4,5 క్వింటాల దిగుబడి రావడమే గగనంగా మారిందన్నారు. రైతాంగంగా పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని, అధికారంలోకి వస్తే పత్తి కి, రూ 475 లు




బోనస్ ఇస్తామని, ప్రకటించిన,కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు.రైతు కూలీలు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, తమ రెక్కల కష్టం దక్కాలని, డిమాండ్ తో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 15 నుంచి 27 వరకు మండల డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, 28వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శన, ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతుకూలీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మడకం బీమా,మడకం ఆడమ, సోయం గంగా, కిషోర్, రాజు,శ్రీను, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎండి రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )-** కొత్తగూడెం ఏరియాలోని టూ ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్లో అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐఎన్టియూసి సివిల్ ఫిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ ,ఏరియా ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామవరం సివిల్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఫిట్టర్ నాగేశ్వరావు , పంప్ ఆపరేటర్లు రహీం పాషా ,రామ్ శంకర్, దశరథ్ పాసి ,బి శ్రీనివాసరావు ,బన్సీ , వాల్ ఆపరేటర్లు కొమురయ్య, చిట్టిబాబు ,రమేష్, ప్రకాష్, జగదీశ్వర్ రావు, ఏడుకొండలు, ప్రదీప్ , నాయకులు ,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

### ప్రభాత భేరి కార్యక్రమం నిర్వహించిన ఐద్వా మహిళలు.




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 21న కొత్తగూడెం పట్టణంలో జరుగు ఐద్వా రాష్ట్ర మహాసభల బహిరంగ సభ ప్రదర్శనకు వెలాదిగా తరలిరావాలని ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తిలో శుక్రవారం ప్రభాత భేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి సందకురి లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అనేక రకాల దాడులు, అత్యాచారాలు జరుగుతున్న సమయంలో మహిళల హక్కుల కోసం, రక్షణ కోసం సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టాలని ఈ మహాసభలో చర్చించ బోతున్నట్లు తెలిపారు. ఈనెల 21 తారీఖు మధ్యాహ్నం 2 గంటలకు పాత బస్ డిపో నుండి సూర్యప్యాలెస్ వరకు ప్రదర్శన ఉంటుందనీ, 3గంటలకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథిగా ఐద్వా జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందా కారత్, ఐద్వా జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభ లో అందరూ తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు వాణి, హస్లి, కుమారి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం

### జయప్రదం చెయ్యాలని పార్టీ కార్యకర్తలకు గిరిబాబు పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 19న బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం ఆ పార్టీ ముఖ్య నాయకులు నిర్వహించనున్నారు. జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు విలేకరుల సమావేశంలో కోరారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం కొరకు భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు హాజరవుతున్నారని పేర్కొన్నారు.జిల్లా లోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,మాజీ జడ్పిటిసిలు ,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మాజీ మండల అధ్యక్షులు,వార్డ్ మెంబర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు.

# సింగరేణి పూర్వ విద్యార్థుల దాతృత్వం

### రూ.95,వేల 560లు ఫీజు చెల్లించిన పూర్వ విద్యార్థులు



**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)-** పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురించి మనం వింటూ ఉన్నాం .కానీ దీనికి భిన్నంగా తాము చదువుకున్న నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో, ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో 1985 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల అలుమ్ని అసోసియేషన్ గా ఏర్పడి 2010 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం కొంతమంది నిరుపేద విద్యార్థులకు ఫీజు చెల్లిస్తున్నారు. వారి సంపాదనలో కొంత పేద పిల్లల ప్రగతికై ఖర్చు చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం రూ .95,560 లను పాఠశాలలో చదువుతున్న 22 మంది నిరుపేద విద్యార్థుల ఫీజు నిమిత్తం చెల్లించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సాయి సుజాత మాట్లాడుతూ విలువలు లోపించిన నేటి సమాజంలో యువత ఇలాంటి దాతృత్వ కార్యక్రమాల్లో పాల్గొని తమ దాతృత్వాన్ని చూపడం చాలా సంతోషకర మన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని పలువురు పూర్వ విద్యార్థులు ఇంకా ముందుకు వచ్చి విద్యార్థులను దత్తత తీసుకుంటే తెలివైన పేద విద్యార్థులు నిరాటంకంగా చదివి ప్రగతి ప్రధాన పయనిస్తారని ఆకాంక్షించారు .ఫీజు చెల్లించిన పూర్వ విద్యార్థులకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అలుమ్ని అసోసియేషన్ సభ్యులైన షారుక్ , సింగరేణి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు డి. పూల్‌సింగ్, పి.ధనలక్ష్మి, యస్.ప్రసన్న, పిఈటి లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సపావట్ వాణికి వెంకటరెడ్డి నివాళులర్పించిన లేళ్ల



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని లోపల మాచినేనిపేట తండా కు చెందిన సపావట్ వాణి అనారోగ్యంతో మరణించారు.వాణి మరణించిన సమాచారం అందుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేళ్ల వెంకటరెడ్డి మాచినపేటలోని వాణి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వాణి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,నర్వనేని పుల్లారావు,మల్లెల నాగేశ్వరరావు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,సపావట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గీత కార్మికులకు రక్షక్ కవచ్ అందజేత

### గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి రాజు గౌడ్

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-** ఇల్లందు క్రాస్ రోడ్డు సమీపంలోని సింగరేణి గెస్ట్ హౌజ్‌లో శనివారం జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు రక్షక కవచ్ అందజేస్తున్నట్లు గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబుబాబాద్, ఖమ్మం జిల్లా ఎంపిలు బలరామ్ నాయక్, రామసహాయం రఘురామ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వరావు పేట ఎమ్మెల్యే జారె ఆదినాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. గీత కార్మికులకు రక్షక కవచాలనతోపాటు మోటారు వాహనాలు కూడా ఉచితంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




ఈకార్యక్రమాంలో కె రాజయ్య, పి వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.